TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్

నమస్తే భారత్ NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 సంచిక : 155 | ఆదివారం, మే 10, 2026, | పేజీలు - 08 వెల : 4/-

## ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని

# కొత్త సవాళ్లు ఎదుర్కోవాలి

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రకటన
- రాష్ట్రాన్ని 3భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని వెల్లడి



హైదరాబాద్ :పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలని తెలిపారు. మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం : హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, సిగ్నల్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని మల్టీ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పార్కింగ్ ఇబ్బందులు అధిగమించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నాం : తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రెర్‌గా అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా గుర్తించామని, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రెర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని వెల్లడించారు. ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ : తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి, అనుసంధానించబోతున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని వెల్లడించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని పేర్కొన్నారు.

## మోడల్‌తో తెలంగాణ


# అభివృద్ధి



హైదరాబాద్, మే 9: ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుం దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. , గా అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు జఖ=జు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ాఖ=జు ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు.తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు ు ఓంటున్నా మన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఈ రోజు ప్రధాని మోదీ

# హైదరాబాద్ పర్యటన



హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఆదివారం రాష్ట్రానికి రానున్న మోదీ రూ.9 వేల 400 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. బంగాల్‌లో పార్టీ విజయంతో ఉత్సాహంతో ఉన్న కమలనాథులు ప్రధాని పాల్గొనే బహిరంగసభకు విస్తృత ఏర్పాట్లు చేశారు. తెలంగాణపై బీజేపీ గురిపెట్టిందన్న ప్రచారం నడుమ మోదీ ప్రసంగంపై ఆసక్తి నెలకొంది.పార్టీ ముఖ్య నేతలతో భేటీ : ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2 గంటల 20 నిమిషాలకు ప్రధాని కర్ణాటక నుంచి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో హెచ్ఐసీసీకి చేరుకుని రూ.9 వేల 400 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేస్తారు. అక్కడి నుంచి హైటెక్ సిటీలోని సింధు హాస్పిటల్ ప్రారంభిస్తారు. తిరిగి బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుని పార్టీ ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయా పరిస్థితులపై ఆరా తీసి నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో పరేడ్ మైదానానికి చేరుకుని బహిరంగ సభలో పాల్గొనున్నారు.జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా శంకుస్థాపన : నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటనలో రూ.9 వేల 4వందల కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలతో పాటు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా, గూడెబెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ వరకు జాతీయ రహదారి-167ను నాలుగు లేన్లుగా విస్తరించే పనులకు పీఎం శ్రీకారం చుట్టున్నారు. హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి చేస్తున్న జహీరాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాకు కూడా మోదీ శంకుస్థాపన చేయనున్నారు.అభివృద్ధితో పాటు రాజకీయంగా ఉంటుంది : వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో అభివృద్ధి చేసిన పీఎం మిత్రా పార్క్‌ను ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఆయిల్ మల్కాపూర్ టెర్మినల్ ప్రాజెక్ట్‌ను కూడా దేశానికి అంకితం చేయనున్నారు. చివర్లో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాని బహిరంగసభ పనులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో కలిసి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారు. ప్రధాని పర్యటన అభివృద్ధితో పాటు రాజకీయంగా ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.2,620 మంది సిబ్బందితో బందోబస్తు : ప్రధాని పర్యటనను దృష్టిలో పెట్టుకుని పోలీసులు పరేడ్ గ్రౌండ్‌తో పాటు పరిసరాల్లో పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టారు.

## తమిళనాడు సీఎంగా విజయ్



చెన్నై: తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత కొనసాగుతోంది. శుక్రవారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌ను మూడోసారి కలిసిన టీవీకే అధినేత విజయ్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. మరోవైపు ఐయూఎంఎల్ విజయ్‌కి మద్దతిచ్చినట్లే ఇచ్చి తప్పుకోవడంతో టీవీకే బలం 116కు పడిపోయింది. ఈ క్రమంలో రెండు సీట్లు ఉన్న వీసీకే పార్టీ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. శనివారం వీసీకే అధికారికంగా టీవీకేకు మద్దతిస్తే ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించే అవకాశం ఉంది. ఈ పరిణామాలతో శనివారం జరగాల్సిన విజయ్ ప్రమాణస్వీకారం వాయిదా పడినట్లే కనిపిస్తోంది. గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌తో విజయ్ భేటీ ముగిసింది. సుమారు 2 గంటలు చర్చలు జరిగాయి. మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలను విజయ్? గవర్నర్‌కు ఇచ్చారు.

## అకాల వర్షాలతో నష్టాల్లో రైతులు..

# ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



సిద్దిపేట, మే 9: అకాల వర్షాల వల్ల రైతులు చాలా నష్టపోతున్నారని.. కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్ మండిపడ్డారు. శనివారం సిదిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లిపూర్ సొసైటీ వద్ద పొద్దు తిరుగుడు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు బాధపడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని విమర్శించారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం కోతల సీజన్ వచ్చినప్పుడల్లా రివ్యూ మీటింగ్‌లు పెట్టి రైతుల అవసరాలన్నీ తీర్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు మంత్రులు కూడా రివ్యూ చేసిన పాపాన పోలేదని మండిపడ్డారు. వడ్లు, పొద్దు తిరుగుడు, మక్కలు ఎలా కొనుగోలు చేస్తున్నారో చూడడానికి ఒక్క మంత్రి కూడా రైతుల దగ్గరికి రాలేదని మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. ప్రభుత్వానికి రైతుల కంటే ముఖ్యమైన పని మరేముంటుందని ప్రశ్నించారు. సిద్దిపేట, చిన్నకోడూరు మండలాల్లో సన్‌ఫ్లవర్ రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అని తేడా లేకుండా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయాలని చెబుతున్నారని.. పంట మార్పిడి చేస్తే కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.రేవంత్ రెడ్డికి రైతులపై పట్టింపు లేదని.. మూడు పంటలకు రైతుబంధు కూడా ఇవ్వలేదని హరీశ్ విమర్శించారు. ఢిల్లీకి లేఖలు రాయడం మాని, వెంటనే పండిన పంటను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్త ంగా సూర్యాపేట, సిద్దిపేట, జాలి తదితర ప్రాంతాల్లో వడ్లను బి గ్రేడ్ పేరుతో, తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి.. మాటలు బంద్ చేసి ఐకేపీ సెంటర్ దగ్గరికి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడాలి. 40 రోజులుగా సన్‌ఫ్లవర్ కొనుగోలు చేయకపోవడంతో పంటకు చెదలు పడుతున్నాయి' హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దసరాలోపు ప్రారంభించకపోతే

# పాదయాత్రే



హైదరాబాద్:పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై తెలంగాణ ప్రభుత్వం నిర్ల క్ష్యం వహిస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కవిత విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపో తల ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ.. షాద్ నగర్ నియోజకవ ర్గంలోని చౌదరి గూడెం మండలం లక్ష్మీదేవిపల్లి లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ పేరుతో టీఆర్ఎస్ పార్టీ సభ నిర్వహించింది. ఈ సభలో పాల్గొన్న కవిత.. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు అతీగతి లేకుండా పోయిందని ఆరోపి ంచారు. జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో పాలమూరు, రంగారెడ్డి ప్రజలతో కలిసి తెలం గాణ రక్షణ సేన.. తెలంగాణ సాగునీటి సాధన కోసం పోరాటానికి శ్రీకారం చుట్టిందన్నారు కవిత.కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్నా.. ఆ నీళ్లను వాడుకునే అవకా శాన్ని పాలకులు లేకుండా చేశారని ఈ సందర్భంగా కవిత విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 33 వేల కోట్లు ఖర్చు చేసి.. 33 ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయకుండా పాలమూరు ప్రజలకు నష్టం కలిగిస్తోందన్న కవిత.. వారు చేసిన నష్టాన్ని తాము సరి చేస్తామని అన్నారు. దసరా పండుగ లోపు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులను ప్రారంభించక పోతే ప్రాజెక్టు పరిధిలో పాదయాత్ర చేపడతామని కవిత ప్రకటించారు. ప్రాజెక్టు పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో చేపట్టి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు.

## బండి సంజయ్ కుమారుడికి హనీట్రాప్ వేసి

# రూ. 5 కోట్ల డిమాండ్



కరీంనగర్:కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సం జయ్ కుమారుడు బండి భగీరథ్ సాయి చుట్టూ ఇప్పుడు వివాదం నెలకొంది. తనను హనీట్రాప్ చేసి, భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తు న్నారంటూ భగీరథ్ పోలీసులను ఆశ్రయించగా, ప్రతిగా అవతలి పక్షం ఆయనపై తీవ్ర ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పరిణామం ఇప్పుడు రాజకీయంగా పెను సంచ లనంగా మారింది.రూ. 5 కోట్ల డిమాండ్.. భగీరథ్ ఫిర్యాదుభగీరథ్ దాఖలు చేసిన ఎఫ్.ఐ. ఆర్ ) ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఒక కుటుంబం తనను బ్లాక్ మెయిల్ చేస్తూ రూ. 5 కోట్లు డిమాండ్ చేస్తోందని ఆరోపించారు. సాధారణ స్నేహితుల ద్వారా సదరు యువతితో భగీరథ్‌కు పరిచయం ఏర్పడింది. కొంతకాలం పాటు వారు స్నేహంగా ఉంటూ కుటుంబ వేడుకలు, ఆధ్యాత్మిక ప్రదేశాలకు కూడా వెళ్లారు. అయితే, ఆ యువతిని వివాహం చేసుకోవాలని ఆమె తల్లిదండ్రులు భగీరథ్‌పై ఒత్తిడి తెచ్చారని, అందుకు ఆయన నిరాకరించడంతో వేధింపులు మొదలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.తమ మాట వినకపోతే వేధింపులు, శారీరక సంబంధం వంటి అబద్ధపు ఆరోపణలతో క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే భయం వల్ల మొదట ఆ యువతి తండ్రికి భగీరథ్ రూ. 50,000 చెల్లించారు. కానీ, ఆ తర్వాత ఏకంగా రూ. 5 కోట్లు ఇవ్వాలని, లేదంటే యువతి తల్లి ఆత్మహత్య చేసుకుంటుందని బెదిరింపులకు దిగారని ఫిర్యాదులో వివరించారు. ఇదే కుటుంబం గతంలో తన స్నేహితులను కూడా ఇలాగే ఇబ్బంది పెట్టిందని, వారిపై నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు ఉందని భగీరథ్ పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎం చొరవతో

## మస్కట్ నుంచి స్వగ్రామానికి షెహనాజ్



అన్నమయ్య జిల్లా, మే 9: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఏపీకి చెందిన మహిళ మస్కట్ నుంచి క్షేమంగా స్వగ్రామానికి చేరుకుంది. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలానికి చెందిన షెహనాజ్ కుటుంబ జీవనం కోసం ఏజెంట్ ద్వారా మస్కట్‌కు వెళ్లి చిత్ర హింసలకు గురైంది. తనకు జీతం ఇవ్వడం లేదని, వేధింపులకు గురిచేస్తున్నారం టూ భర్తకు వీడియో కాల్ చేసి చెప్పింది. తనను రక్షించాలంటూ డిప్యూటీ సీఎం పవన్‌ను వేడుకుంది. షెహనాజ్ బాధలు విన్న వెంటనే డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. మహిళను స్వగ్రామానికి రప్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ అధికారులకు ఆదేశించారు. ఎట్టకేలకు ఉప ముఖ్యమంత్రి చొరవతో షెహనాజ్ స్వగ్రామానికి చేరుకుంది. కేవలం ఐదు రోజుల్లోనే మస్కట్ నుంచి మహిళను స్వగ్రామానికి డిప్యూటీ సీఎం పేషీ అధికారులు చేర్చారు. మస్కట్ నుంచి ముంబైకి అటు నుంచి విజయవాడకు వాల్మీకిపురం మహిళ షెహనాజ్ చేరుకుంది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పేషీ అధికారులు.. మహిళకి రూ 30,000 నగదు, చీర బహూకరించి సురక్షితంగా స్వగ్రామానికి పంపించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికి షెహనాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తనను సమస్యల నుంచి రక్షించి స్వగ్రామం చేర్చడంతో పాటు ఆర్థిక సహాయం అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపింది.

# అసైన్డ్ భూముల్లో అక్రమ క్రషర్లా యాక్షన్ ఎందుకు తీసుకోలేదని హైడ్రా కమిషనర్ సీరియస్



**హైదరాబాద్:** ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలపై విరుచుకుపడుతున్న హైడ్రా ఇదివరకు ప్రధానంగా బాహ్యవలయ రహదారి (ఓఆర్ఆర్) పరిధిలోనే చర్యలు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న కట్టడాలను నేలమట్టం చేస్తూ హైదరాబాద్‌లో అనేక చెరువులు, కుంటలకుూర్వ వైభోగాన్ని అందించింది. ఈ క్రమంలో మంగళవారం శంషాబాద్?, గండిపేట మండలాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్, స్టోన క్రషింగ్, రెడీ మిక్స్ కాంక్రీట్ (ఆర్ఎమ్‌సీ) యూనిట్లను సైతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు హైడ్రా ధ్వంసం చేసింది. అయితే, ఓఆర్ఆర్‌కు కేవలం ఒక కిలోమీటం సమీపంలో ఉన్న అజీజ్? నగర్‌లోనూ ఈ తరహా కార్యకలాపాలు యథేచ్ఛగా సాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని 'ఈనాడు – ఈటీవీ భారత్?'లో 'అవుటర్ వెలుపల కూల్చేదెవరు' అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి హైడ్రా కమిషనర్ స్పందించారు. లెక్క తేలుస్తున్న అధికారులు : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ 'ఈనాడు–ఈటీవీ భారత్' కథనాన్ని తీవ్రంగా పరిగణించారు. వెంటనే దీనికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా ప్రదేశంలో నిబంధనలకు తిలోదకాలిచ్చి కొనసాగిస్తున్న కార్యకలాపాలపై పోలీసు యంత్రాంగంతో పాటు మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ), రెవెన్యూ అధికారులను సైతం విచారణకు ఆదేశించారు. ఈ మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా వెలిసిన స్టోన్‌క్రషర్, రెడీ మిక్స్ కాంక్రీట్ యూనిట్ల పూర్తి గణాంకాలతో పాటు ఇతర సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ బాధ్యతలను కమిషనర్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ తెలుస్తోంది. అధికారులపై కమిషనర్ సీరియస్ : మొయినాబాద్ పురపాలిక ప్రాంతమైన అజీజ్‌నగర్ పరిధిలో అనుమతులు లేకుండా క్రషర్లు, రెడీమిక్స్ ప్లాంట్లు నడుపుతుండటాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్?గా తీసుకు న్నారు. నిబంధనలు ఉల్లంఘించి యూనిట్లు నిర్వహిస్తున్నా ఇంతవరకు వాటిపై చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ స్థానిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో శంషాబాద్, గండిపేటతో పాటు మొయినాబాద్ మండలాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న యూనిట్ల లెక్క తేల్చేందుకు అధికారులు రంగంలోకి దిగారు. అసైన్డ్? భూముల్లో అక్రమ దందా : రైతులు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం అప్పగించిన అసైన్డ్ చేసిన భూముల్లోనే అజీజ్‌నగర్‌లో రెడీ మిక్స్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. మొత్తం 10 ఎకరాల సర్కార్ భూముల్లో అనుమతులు లేకుండా చేపడుతున్న కార్యకలాపాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో పాటు రెవెన్యూ అధికారులు సైతం అడ్డుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాలుష్యం వెదజల్లుతుండటంతో సమీపంలో ఉన్న హిమాయత్? సాగర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అవుటర్ పరిధిలో సహజ సంపదను కొల్లగొట్టి, పరిసర ప్రాంతాలను ధుమ్ము, ధూళితో కాలుష్యం చేస్తున్న ఆయా క్రషర్లు, ఆంఎమ్‌సీ యూనిట్ల ఆగడాలపై 'ఈనాడు – ఈటీవీ భారత్' వరుస కథనాలు ప్రచురించింది. వీటిపై స్పందించిన యంత్రాంగం తాజాగా అజీజ్‌గర్ విషయాన్నీ వెలుగులోకి తీసుకురావడంతో అవుటర్ వెలుపలా అక్రమ కట్టడాలు, మైనింగ్‌లపైనా కొరడా ఝుళిపించినట్లయింది. మా దృష్టికి తీసుకురావాలి : స్థానికంగా అక్రమ మైనింగ్ జరుగుతోందని తెలిస్తే సమాచారం అందజేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్? ప్రజలను కోరారు. మైనింగ్ చేసే క్రమంలో కాంక్రీట్ ప్లాంట్లు దుమ్ము రేపుతున్నా, అనుమతులు లేకుండా క్రషర్లు నిర్వహిస్తున్నా వెంటనే తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవుటర్ లోపల ఉన్న వాటిపైనే కాకుండా, అవుటర్ వెలుపల కిలోమీటర్ పరిధిలో ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చేందుకు 9000113667కి సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

## హైదరాబాద్‌కు ప్రధాని మోదీ రాక.. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు




**హైదరాబాద్, మే 09:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (ఆదివారం) భాగ్యనగర పర్యటనకు రానున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో అటు పోలీసులు, ఇటు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రధాని మోదీ రేపు మధ్యాహ్నం 2:50 నిమిషాలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా సభ జరిగే పరేడ్ గ్రౌండ్స్‌కు బయలుదేరుతారు. ప్రధాని పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో మూడంచెల భద్రతా వలయాన్ని నిర్మించారు. సుమారు 2,000 మందికి పైగా పోలీసులతో పాటు, ప్రత్యేక రక్షణ బృందాలు (ఆ+), స్నైపర్లు, ముఫ్తీ పోలీసులు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ (ఇ=ఇ) రంగంలోకి దిగాయి. ప్రధాని పర్యటన, బహిరంగ సభ కారణంగా సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రేపు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. ముఖ్యంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి పరేడ్ గ్రౌండ్స్ వరకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటూ సికింద్రాబాద్ పరిసరాల్లో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు

## ఎంత మంది అమ్మాయిలనైనా నాశనం చేయొచ్చు అన్నట్టు కేసులు



**హైదరాబాద్:** రాల బాలికకు ఆల్కహాల్ తాగించి అత్యాచారం చేసిన ఘటనలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. సదరు బాలికకు బండి సంజయ్ కుమారుడు బలవంతంగా మద్యం తాగించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని తెలుస్తోంది. కాగా ఈ విషయమై బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్ మీద పోక్సో కేసు నమోదు చేయడానికి ఎందుకంత అలస్యం చేశారని ప్రశ్నించారు. 17 సంవత్సరాల బాలికకు బండి సంజయ్ కొడుకు భయపడ తాడని ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నా రు..? ఆయన మహీంద్రా యూనివర్సిటీలో నాయక్, ఖల్నాయక్, దబాంగ్ రేంజ్‌లో గొడవలు చేశాడని.. మహీంద్రా యూనివర్సిట ీలో విద్యార్థులను కొడితే బండి సాయి భగీరథ్ మీద రెండు ఎఫ్ఐఆర్లు అయ్యాయి. ఇలాంటి బండి సాయి భగీరథ్ 17 ఏళ్ల మైనర్ బాలికకు భయపడుతాడా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. లో పని చేసి ఇటీవల బీజేపీలో చేరిన ఒక జర్నలిస్ట్ బండి సంజయ్ కొడుకు కేసుకు మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నాడని.. నిన్న రాత్రి 10 గంటలకు అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఉండగా ఈ ఎ6 జర్నలిస్ట్ కేసు డ్రాప్ చేయండని రాయబారం జరిపాడన్నారు. బండి సంజయ్ ప్రోద్భలంతో ఏప్రిల్ నెలలో ఈ అమ్మాయి మీద కేసు పెట్టారు. బండి సంజయ్ కొడుకు ఆ కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చానని రాశారు.. అవి ఇచ్చినట్లు కనీసం ఆధారం కూడా చూపించకుండా బట్టకాల్చి మీద వేశారని ఆరోపించారు. బండి సంజయ్ కొడుకు మీద కేవలం 2,3 సంవత్సరాలు శిక్ష పడే కేసులు పెట్టారని.. దీబీూా సెక్షన్ 74, 75, సెక్షన్ 11, 12 పోక్సో యాక్ట్ లాంటి కేసు అంటే స్టేషన్ బెయిల్ వచ్చే కేసులు పెట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

# డిజిటల్ అరెస్ట్ లేదని చెప్పినా వినడం లేదు – సైబర్ నేరగాళ్లకు లక్షల్లో సమర్పించుకుంటున్నారు!



**హైదరాబాద్:** నేరాలపట్ల అప్రమత్తత కోసం చేసే ప్రచారాన్ని కూడా నేరగాళ్లు తమకు అనుకూలంగా మల చుకుంటున్నారు. అవగాహనతో వచ్చే భయాన్ని ఆయుధంగా మలచుకుంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులను టార్గెట్ చేసుకుని కోట్లు కొల్లగొడుతున్నారు. అధికారుల పేరు చెప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇంతకీ వారు ఏం చెప్పి ప్రజలను భయపెడుతున్నారు? అమాయకపు ప్రజలను ఎలా దోచుకుంటున్నారు.? మాఫియా డాన్‌లు ఉన్నారో లేదో తెలియదు గానీ వాళ్ల పేర్లు చెప్పి చాలా మంది పెద్దమొత్తంలో వసూళ్లకు పాల్పడుతుంటారు. ఎలా అంటే వాళ్ల పేరు చెబితే ప్రజలకు కలిగే భయాన్ని వాళ్లు వాడుకుంటారు. అలాగే సీబీఐ, ఈడీ, ముంబయి క్రైమ్ బ్రాంచ్, సైబర్ సెక్యూరిటీ సెల్ వంటి పేర్లు చెబితేనే ప్రజలు హడలిపోతారు. ఇలాంటి కేసుల్లో ఇరుక్కుంటే జీవితాంతం ఇబ్బంది పడాల్సి వస్తుందని భయపడిపోతుంటారు. సరిగ్గా దీన్నే సైబర్ నేరగాళ్లు క్యాష్ చేసుకుంటున్నారు. అధికారుల పేర్లు చెప్పి మరింత భయపెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారు. కేసుల్లో ఇరుక్కున్నారంటూ మాటలతో మభ్యపెట్టి, వీడియోకాల్స్‌తో బెదరగొట్టి కోట్లు కొల్లగొడుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా వీడియో కాల్స్? : హైదరాబాద్‌లోని మాదాపూర్ కాకతీయ హిల్స్‌కు చెందిన ఓ విశ్రాంత ఉద్యోగికి ఏప్రిల్ 3న ఓ ఫోన్‌కాల్ వచ్చింది. తాము సీబీఐ అధికారులమంటూ అవతలివారు పరిచయం చేసుకున్నారు. మీరు ఉగ్రవాదులకు నిధులు సమకూర్చినట్లు మాకు సమాచారం ఉందని మీపై కేసు నమోదైందని చెప్పడంతో హడలిపోయాడు. ఉగ్రవాదులు, సీబీఐ పేరు చెప్పేసరికి ఆ వృద్ధుడు భయపడిపోయాడు. ఈ కేసులో మిమ్మల్ని నిందితుడిగా చేర్చడంతో విచారణ చేస్తున్నట్లు నమ్మించారు. ఈ కేసుతో తనకెలాంటి సంబంధంలేదని బాధితుడు చెప్పినా పట్టించుకోలేదు. వెంటనే వీడియోకాల్ చేయాలని చెప్పగా వాళ్లు చెప్పినట్లే బాధితుడు వీడియో కాల్ చేశాడు. నిజంగా మీరు ఏ తప్పు చేయకపోతే భయపడాల్సిన పనిలేదని మేము నీకు సహకరిస్తామని చెప్పారు. తాము చెప్పే వరకు వీడియోకాల్‌లోనే ఉండాలని, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఇతరులతో మాట్లాడవద్దని హెచ్చరించారు. రూ. 1.90 కోట్లు వసూలు చేసిన సైబర్? నేరగాళ్లు : నగదు లావాదేవీ కేసు నేపథ్యంలో మీ ఖాతాలో ఉన్న డబ్బు మొత్తం మాకు ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరతారు. ఈ కేసుతో మీకు సంబంధం లేదని తేలితే వడ్డీతో సహా తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలుకుతారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు విరమించుకోవాలని బంగారం తాకట్టు పెట్టి డబ్బు తీసుకురావాలని సూచిస్తారు. ఆ విధంగా బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు తాకట్టు పెట్టించి సుమారు రూ. కోటీ 90 లక్షలు బదిలీ చేయించుకుంటారు. దాదాపు మూడువారాలపాటు ఆ విశ్రాంత ఉద్యోగిని హింసించారు. నిద్రకూడా పోనివ్వకుండా భయపెడుతూ డబ్బులు బదిలీ చేయించుకున్నారు. ఎవరికీ చెప్పకండి అంటూ బెదిరింపులు : అదే విధంగా కాప్రాకు చెందిన ఓ వృద్ధుడికి మహిళ ఫోన్ చేసింది. తాము ట్రాయ్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పింది. మీ ఫోన్ నెంబరు నుంచి చట్ట విరుద్ధ వీడియోలు, సందేశాలు వెళ్లినందుకు ముంబయి క్రైమ్ బ్రాంచ్‌లో కేసు నమోదైందని బెదిరించింది. అలాగే మనీలాండరింగ్ కేసులోనూ మీ ప్రమేయం ఉన్నట్లు తేలిందని చెప్పగానే వృద్ధుడు మరింత భయపడ్డాడు. సాయం చేస్తామంటూ వీడియోకాల్‌లోకి తీసుకుని మాట్లాడి నమ్మించారు. ఇది జాతీయ భద్రతకు చెప్పి రాత్రి, పగలు తేడా లేకుండా వీడియోకాల్స్ చేస్తూనే మొత్తం రూ.కోటి 16 లక్షలు కాజేశారు. ఆ కాల్స్?ను నమ్మొద్దని సూచ నలు : డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. సీబీఐ, ట్రాయ్, పోలీసుల పేరుతో వచ్చే కాల్స్‌ను నమ్మొద్దని సూచిస్తున్నారు. ఎలాంటి దర్యాప్తు అయినా అధికారులు ఫోన్ లేదా వీడియోకాల్ ద్వారా చేయరని, డబ్బులు బదిలీ చేయమని ఎప్పుడూ అడగరని చెప్పారు.

## ఆదిలాబాద్‌లో రగులుతున్న సూరీడు వాంతులు, విరేచనాల బారిన చిన్నారులు



**ఆదిలాబాద్:** 'తెలంగాణ కశ్మీర్'గా పేరుగాంచిన ఆదిలాబాద్‌లో సూర్యుడు రగిలిపోతున్నాడు. భానుడి ఎండ తీవ్రతకు చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. వడదెబ్బ తగిలి ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతిరోజు 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల సమయంలో బయట జనాలు కనిపించడమనేది గగనమైపోయింది. పచ్చని చెట్లు, ప్రకృతి సోయగాలతో నిండిపోయిన జిల్లాలో ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావం చిన్న నుంచి పెద్దల వరకు అందరిపై పడి, ఆసుపత్రలలో చికిత్స తీసుకునేలా చేస్తుంది. జిల్లాలోని కోలిపుర కు చెందిన హురేర్(11), ఖతీజ(9)లు ఒకే కుటుంబానికి చెందినవారు. ఈ ఇద్దరు పిల్లలకు వారం రోజుల నుంచి శరీరంపై దద్దుర్లు వచ్చాయి. వారిని వారం రోజుల కిందట రిమ్స్ పిల్లల వార్డుకు తీసుకెళ్లారు. అధికమైన ఎండల కారణం వల్లే పిల్లలు అస్వస్థతకు గురైనట్లు డాక్టర్లు చెప్పారువేడిగాలుల వల్ల పిల్లలకు డయేరియా : గడిచిన కొంత కాలంగా ఆదిలాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నా యి. దీనివల్ల చాలామంది వడదెబ్బను ఎదుర్కొంటున్నారు. కొందరైతే వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలా అస్వస్థతకు గురవుతున్నవారిలో చిన్నారుల సంఖ్య ఎక్కువగా ఉంది. పిల్లలు నీడలో ఉన్నప్పటికీ కూడా వేడిగాలులు వీయడం వల్ల డయేరియాతో బాధ పడుతున్నారు. ఏప్రీల్ నెలలో జిల్లాలోని నిమ్స్? హాస్పిటల్‌లో 6,066 మంది ఈ లక్షణాలతో చికిత్సలు పొందారు. బోథ్ సీహెచ్‌సీకి అయితే ప్రతి రోజూ 250 మంది బాధితులు వస్తున్నారు. వీరిలో 40 మంది వరకుఎండల వల్ల అనారోగ్యంతో వచ్చినవారే ఉంటున్నారు. అస్వస్థతకు గురైన తొమ్మిది నెలల పాప : ఎండదెబ్బకు తొమ్మిది నెలల పాప 'ప్రియాంక' వాంతులు చేసుకుంది. తనని ఈ నెల 2న రిమ్స్?లో చేర్పించారు. ఎండ ఉష్ణోగ్రతల జ్వరం వచ్చిందని డాక్టర్లు చికిత్స అందిసున్నారు. వేడి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రియాంక శరీరంపై ఎర్రని దద్దుర్లు కూడా ఏర్పడ్డాయి. కేవలం జిల్లాలోనే కాదు ఏజెన్సీ ప్రాంతాల్లోనూ సూర్యుడి తీవ్రత అధికంగా ఉంది. గాదిగూడ, ఇంద్రవెల్లి, నార్నూర్, జైనూర్ వంటి మండలాల ప్రజలు వడదెబ్బను ఎదుర్కొంటున్నారు. ఉట్నూరు ప్రభుత్వ హాస్పిటల్?కి రోజూ 400 మందికి పైగా ప్రజలు చికిత్స తీసుకుంటున్నారు. ఇందులో కొందరు వాంతులు, విరేచనాలు, జ్వరాల బారిన పడుతున్నారు. ఆరు పడకల ఆసుపత్రిలో రోగుల ఇక్కట్లు : ఇంద్రవెల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజు 300కు పైగా రోగులు వస్తుంటారు. ఉన్నాయి. దీంతో రోగులు ఎక్కువ మంది వెళితే ఇబ్బంది పడాల్సి వస్తుంది. దీనికి తోడుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే అంతా చీకటిమయం అవుతుంది. దీనివల్ల ఫ్రిజ్?లో నిల్వ చేసే మందులు పాడయ్యే అవకాశం ఉంది. ఎండ చి జాగ్రత్తపడాలంటే తీసుకోవాల్సిన చర్యలు

## ఊసే లేని రాజీవ్ యువ వికాసం




**వరంగల్:** తెలంగాణలో కొత్త ప్రభుత్వం అందిస్తానన్న పథకం కోసం కోటి ఆశలతో యువత ఎదురు చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు ప్రవేశపెట్టిన పథకాలలో ఒకటి రాజీవ్ యువ వికాసం. ప్రభుత్వం కొలువు దీరిన సంవత్సరం తర్వాత నిరు ద్యోగుల నుంచి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులను కోరింది. స్వయం ఉపాధి కోసం వివిధ యూనిట్లకు సరిపడా రుణాలు రూ. 50 వేల నుంచి 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించనున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు. 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడగానే ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత కులం,ఆదాయ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగారు. సం తోషంగా తమ కులం, ఆదాయం, బ్యాంకు, రేషన్ తదితర వివరాలను పొందుపరిచి మండల పరిషత్ కార్యాయలయంలో సమర్పించారు. ఇకపై ప్రభుత్వం అందించే రుణంతో సొంత వ్యాపారం మొదలుపెట్టి జీవితంలో స్థిరపడాలన్న యువత ఆశలు సంవత్సరం గడిచినా రుణాలు రాకపో వడంతో వారి ఆశలు గాలిలో కలిసిపోయాయి. దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ వాటి ఊసే ఎత్తకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు.

## సంగారెడ్డి సెంట్రల్ జైలు నుంచి బీఆర్ఎస్ నేత క్రిశాంక్ విడుదల



**సంగారెడ్డి, మే 9:** కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నందుకే తనపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ వ్యాఖ్యానించారు. శనివారం) ఉదయం కందిలోని సంగారెడ్డి సెంట్రల్ జైల్ నుంచి క్రిశాంక్ విడుదలయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్ ఏటీఎం కాద్ద కాల్పులు జరిపి దొంగలు పారిపోయారని, కరీంనగర్ జ్యువెలరీ షాపులో దొంగలు కాల్పులు జరిపి నగలు ఎత్తుకెళ్లారని అన్నారు. సీపీ సుమతికి అర్ధరాత్రి రక్షణ లేకుండా పోయిందని క్రిశాంక్ అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ క్వార్టర్స్‌లోనే రక్షణ లేదని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై కాకుండా శాంతి భద్రతలపై దృష్టి సారించాలని హితవుపలికారు. మీడియా వాళ్లతో కూడా మాట్లాడితే ఎందుకు మాట్లాడావని అడుగుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ ఫోన్లు ట్యాపింగ్, వైఫై హ్యాకింగ్ చేస్తుందన్న అనుమానం కలుగుతోందని క్రిశాంక్ పేర్కొన్నారు.

## ఎలుకల మందు తాగి ఆటో నడిపిన డ్రైవర్.. మధ్యలో సడన్‌గా.



**సంగారెడ్డి, మే 09:** జిల్లాలోని చౌటకూర్ వద్ద జాతీయ రహదారి 161పై శనివారం రోడ్డు ప్రమాదం చోటు జరిగింది. కుటుంబ కలహాల నేప థ్యంలో ఓ వ్యక్తి ఎలుకల మందు తాగి ఆటో నడపడం.. ప్రమాదానికి దారితీసింది. మందు ప్రభావంతో ఆటోను కంట్రోల్ చేయలేక రోడ్డు పక్కన ఆరబోసిన వరి కుప్పలను ఢీకొట్టడంతో వాహనం బోల్తా పడింది. సదరు ఆటో డ్రైవర్ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే మనస్తాపానికి గురైన అతను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని, ల మందు తాగి ఆటో నడిపాడు. ఆటో చౌటకూర్ శివారులోకి రాగానే డ్రైవర్ అస్వస్థతకు గురవడంతో వాహనం నియంత్రణ కోల్పోయింది. రోడ్డుపైనే ఉన్న వరి కుప్పలపైకి దూసుకెళ్లడంతో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను బయటకు తీశారు. అతని వద్ద ఉన్న కాగితాలను పరిశీలించగా, తన ఆత్మహత్యాయత్నానికి కారణమైన కొందరు వ్యక్తుల పేర్లను అందులో రాసి ఉన్నట్లు గుర్తించారు. బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి () తరలించారు. సమాచారం అందుకున్న పుల్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు, ఆ లేఖలో ఉన్న వ్యక్తుల వివరాలపై విచారణ చేస్తున్నారు. విజయవాడ జాతీయ రహదారిపై ప్రమాదంవనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం సంభవించింది. మితిమీరిన వేగం ఇద్దరు యువతుల జీవితాల్లో విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం ప్రకారం.. వేగంగా వచ్చిన ఒక టయోటా కారు.. ముందు వెళ్తున్న థార్ కారును బలంగా ఢీకొట్టింది. అనంతరం నియంత్రణ కోల్పోయిన టయోటా కారు.. అదే సమయంలో రోడ్డు దాటుతున్న ఇద్దరు యువతులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అంజలి (19) అనే యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరో యువతి పూజిత తీవ్రంగా గాయపడటంతో, స్థానికులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సంఘటనా స్థలానికి చేరుకున్న వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఆదివారం, మే 10, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం



**విశాఖపట్నం, మే 09:** వీఎంఆర్డీఏ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్‌పై పురపాలక శాఖ మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు.'హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.

## శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్ - సైబర్ వలలో ఢిల్లీ భక్తులు

**శ్రీశైలం:** శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. దేవస్థానం పేరుతో నకిలీ వెబ్‌సైట్లను సృష్టించి యాత్రికుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. తాజాగా ఢిల్లీకి చెందిన 27 మంది భక్తులు గదుల బుకింగ్ పేరుతో మోసపోయారు. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి రోడ్డున పడ్డ ఆ యాత్రికుల కష్టాన్ని చూసి శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు చలించిపోయారు. వారికి అండగా నిలిచి, ఉచిత వసతి కల్పించి ఆపద్బాంధవుడిలా మారారు. ఈ ఆన్‌లైన్ మోసం, దేవస్థానం అధికారుల మానవత్వానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆన్‌లైన్‌లో గదుల వేట, నేరగాళ్ల వల! : ఢిల్లీకి చెందిన ఆనంద్ కుమార్ అనే భక్తుడు తన కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని ప్లాన్ చేసుకున్నారు. గత నెలలో ఆయన వసతి గదుల కోసం ఆన్‌లైన్‌లో సెర్చ్ చేశారు. సైబర్ నేరగాళ్లు శ్రీశైలం 'మల్లికార్జున సదన్' పేరుతో సేమ్? టూ సేమ్? నిజమైన దానిలా కనిపించే ఒక ఫేక్? వెబ్‌సైట్‌ను సృష్టించారు. ఆనంద్ కుమార్ పొరపాటున ఆ నకిలీ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యారు. తమ బృందంలోని 27 మందికి సరిపడా మొత్తం 9 ఏసీ గదులను



అందులో బుక్ చేశారు. ఆ గదుల కోసం రూ. 15,000 నగదును పేటీఎం ద్వారా సైబర్ నేరగాళ్ల అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.శ్రీశైలం చేరాక, దిమ్మతిరిగే నిజం! : గదులు బుక్ అయిపోయాయి కదా అన్న ధీమాతో ఆనంద్ కుమార్ బృందం ప్రయాణం ప్రారంభించింది. ఢిల్లీ నుంచి ఈ 27 మంది ముందుగా హైదరాబాద్ చేరుకున్నారు. అక్కడినుంచి ఒక టూరిస్ట్ బస్సు మాట్లాడుకుని శుక్రవారం శ్రీశైలం మహా క్షేత్రానికి చేరుకున్నారు. నేరుగా దేవస్థానానికి చెందిన మల్లికార్జున సదన్‌లోకి వెళ్లారు. రిసెప్షన్ కౌంటర్ దగ్గరకు వెళ్లి, ఆన్‌లైన్‌లో గదులు బుక్ చేసుకున్న రసీదును సిబ్బందికి చూపించారు. ఆ రసీదును పరిశీలించిన సిబ్బంది, అది నకిలీదని చెప్పారు. దీంతో ఢిల్లీ యాత్రికులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. తాము సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయామని గ్రహించి లబోదిబోమన్నారు. స్పందించిన ఈవో, ఉచిత వసతి, దర్శనం : చిన్నపిల్లలు, వృద్ధులతో వచ్చిన ఆ ఢిల్లీ యాత్రికులు గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితిపై 'ఈటీవీ'లో వార్త ప్రసారం అయింది. వెంటనే శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు ఈ ఘటనపై స్పందించారు. మోసపోయిన 27 మంది భక్తులకు స్వయంగా అండగా నిలిచారు. వారికి దేవస్థానం తరఫున వెంటనే ఒక ఉచిత కాటేజీని కేటాయించారు. అంతేకాకుండా వారందరికీ ఉచితంగా భోజనం పెట్టి, స్వామివారి క్యూలైన్లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు కూడా చేశారు.నేరగాళ్లపై కేసు, అధికారులకు కృతజ్ఞతలు : ఈ తరహా ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట వేయాలని దేవస్థానం నిర్ణయించింది. బాధిత భక్తుడు ఆనంద్ కుమార్ నుంచి దేవస్థానం పీఆర్‌వో ఒక లిఖితపూర్వక ఫిర్యాదును తీసుకున్నారు. ఈ నకిలీ వెబ్‌సైట్ సృష్టించిన సైబర్ నేరగాళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేసి, కేసు నమోదు చేయనున్నట్లు ఈవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఏ పరిచయం లేని రాష్ట్రంలో తాము మోసపోయి ఖంగుతిన్నారు. తాము సైబర్ నేరగాళ్ల చేతిలో ోడ్డున పడితే, తమకు ఉచిత వసతి, దర్శనం, భోజనం కల్పించిన ఈవో శ్రీనివాసరావుకు ఢిల్లీ యాత్రికులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం సిబ్బంది సేవలను కొనియాడారు. భక్తులు ఎవరూ గూగుల్‌లో కనిపించే అనధికారిక నంబర్లు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మి డబ్బులు చెల్లించవద్దని, కేవలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే గదులు, ఆర్జిత సేవలు బుక్ చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రబీలో రూ.4,410 కోట్ల ధాన్యం కొనుగోలు - 24 గంటల్లోనే నిధులు చెల్లింపు: మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి:** రాష్ట్ర రైతుల ఇబ్బందులను గుర్తించి కేంద్రం పెద్ద మనసు చాటుకుంది. 8 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రైతన్నలకు ఊరట లభించింది. రబీలో రూ.4,410 కోట్ల ధాన్యం కొని 24 గంటల్లోనే 94% నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం చారిత్రాత్మక రికార్డు అని పౌరస రఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపా రు.రాష్ట్రంలోని రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బాయిల్డ్ రైస్ కొనుగోలు చేయాలని కేంద్రాన్ని కోరగా, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రం నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ సేకరించేందుకు కేంద్రం ఆమోదం తెలిపిందని వెల్లడిస్తూ కేంద్ర ప్రభుతా ్వనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.24 గంటల్లో 94% చెల్లింపులు: శుక్రవారం విజయవాడ రామవరప్పాడులోని రైతు భరోసా కేంద్రం, మిల్లులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ ఎస్. ఢిల్లీరావుతో కలిసి ధాన్యం కొనుగోలు తీరుతెన్నులపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రబీ సీజన్‌లో ఇప్పటివరకు రూ.4,410 కోట్ల



విలువైన ధాన్యాన్ని సేకరించామని చెప్పారు. అందులో 94 శాతం నిధులను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశామని పేర్కొన్నారు. ఇది చారిత్రాత్మక రికార్డు అని, గత ప్రభుత్వాల హయాంలో నెలల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు.70 లక్షల టన్నుల లక్ష్యం: రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టిందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో గతంలో ఎన్నడూ లేని విధంగా పారదర్శకత, వేగాన్ని తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పౌరసరఫరాల శాఖ, జిల్లా యంత్రాంగం, కార్పొరేషన్ సమన్వయంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని తెలిపారు.'ఉమ్మడి కృష్ణా జిల్లాలో ధాన్యం సేకరణ, కొనుగోలు, చెల్లింపుల గురించి రైతులతో నేరుగా మాట్లాడి ఆరా తీశాం. ఎన్టీఆర్ జిల్లాలో ధాన్యం సేకరణ గణనీయంగా పెరిగింది. గత ఏడాది కేవలం 30 వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, ఈ ఏడాది ఇప్పటికే 80 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం. ఇది గతేడాదితో పోలిస్తే 130–140 శాతం అదనం. అంచనాల కంటే దిగుబడి ఎక్కువగా ఉన్నందున జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి మేరకు ఎన్టీఆర్ జిల్లాకు అదనంగా మరో 30 వేల మెట్రిక్ టన్నుల కోటాను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఈ రబీలో జిల్లా నుంచి మొత్తం లక్షా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబోతున్నాం.' – మంత్రి నాదెండ్ల మనోహర్‌పొరుగు జిల్లాల మిల్లర్లకు అనుమతి: రైతుల కోరిక మేరకు ఇతర జిల్లాల మిల్లర్లు వచ్చి ధాన్యం సేకరించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా మిల్లర్లలకు అనుమతి ఉందని, అవసరమైతే పొరుగు జిల్లాల మిల్లర్లకు కూడా ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. లారీలు, గోనె సంచుల నాణ్యత వంటి చిన్న చిన్న స్థానిక సమస్యలను సిబ్బంది ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపుకు ఏపీ: మంత్రి సంధ్యారాణి

**అమరావతి, మే 9:** విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళు ్తన్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబా టులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు



ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

## సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు.. కడపలో ఉద్రిక్తం






**కడప, మే 9:** నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చడంపై వివాదం చెలరేగింది. ఆల్మాస్ పేట సర్కిల్‌కు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని ఓ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హనుమాన్ సర్కిల్‌గా మార్చాలని పట్టుబడుతోంది. టిప్పు సుల్తాన్ పేరును కొనసాగించాలని మరో వర్గం ఆందోళనకు దిగింది. దీంతో సర్కిల్ వద్ద ఇరువర్గాలు ఆందోళనకు దిగాయి.ఇరువర్గాల కు చెందిన మద్దతుదారులు భారీగా అక్కడకు చేరుకున్నారు. సమాచారం అందిన వెంటనే పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడకు చేరుకున్నా ఓయి. రెచ్చిపోయిన ఇరువర్గాలు పరస్పరం రాళ్ల దాడులకు దిగాయి. ఈ దాడుల్లో తాలూకా సీఐ కానిస్టే బుళ్లు గాయపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.ఈ దాడుల్లో తాలూకా సీఐ నరసింహారావు, మరో ఇద్దరు కానిస్టే వెంటనే పోలీసులు లాఠీచార్జి చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు.

## 'జీవితాంతం రుణపడి ఉంటాం' - ఒమెన్‌లో చిక్కుకున్న మహిళను కాపాడిన పవన్ కల్యాణ్

**అమరావతి:** కుటుంబానికి ఆర్థిక అండగా నిలబడేందుకు విదేశాల్లో పనిచేస్తే, అధిక ఆదాయం సంపా దించి తమ ఆత్మీయులను మరింత మెరుగ్గా పోషించవచ్చని చాలామంది భావిస్తుం టారు. అన్నమయ్య జిల్లా వాయల్పాడుకు చెందిన షాన్వాజ్ కూడా సరిగ్గా ఇలాంటి ఆశనే పెట్టుకు న్నారు. తన సొంత పిల్లలను వదిలిపెట్టి, పని నిమిత్తం ఆమె ఒమన్‌కు వెళ్లారు. అయితే, గత కొద్ది రోజులుగా అక్కడ పరిస్థితులు ఒక్కసారిగా దారుణంగా మారిపోయాయి. దీంతో ఆమె రహస్యంగా ఒక సెల్ఫీ వీడియోను చిత్రీకరించి, తనను రక్షించాల్సిందిగా పవన్ కల్యాణ్?ను వేడు కున్నారు. ఆమె విజ్ఞప్తికి తక్షణమే స్పంది ంచిన ఉప ముఖ్యమంత్రి, ఆమె సురక్షితంగా భారతదేశానికి తిరిగి వచ్చేలా చేయడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలను చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? చొరవతో షాన్వాజ్ తన స్వస్థలానికి సురక్షితంగా తిరిగి రాగలిగారు.దేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు : షాన్వాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి



రప్పించేందుకు సహకరించాల్సిందిగా ఆయన ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనికి వెంటనే స్పందించిన విదేశాంగ శాఖ అధికారులు, షాన్వాజ్‌ను తిరిగి దేశానికి తీసుకువచ్చారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న షాన్వాజ్‌ను జనసేన నాయకులు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తోడ్కొని వెళ్లారు. అక్కడ ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం, ఆమె స్వగ్రామానికి పంపించారు. తన సురక్షిత ప్రయాణానికి భరోసా కల్పించినందుకు ఆమె పవన్ కల్యాణకు తన హృదయ పూర్వక కృతజ్ఞ తలు తెలియజేశారు.ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు : మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సోషల్ మీడియా వేదిక 'శ' (ఎక్స్) ద్వారా స్పందిస్తూ, తన విజ్ఞప్తిని మన్నించి షాన్వాజ్ స్వదేశానికి తిరిగి రావడంలో సహకరి ంచిన రాయబార కార్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు."నేను పెట్టిన వీడియోకు పవన్?కల్యాణ్ స్పందించారు. వెంటనే అక్కడున్న అధికారులతో మాట్లాడి నన్ను ఆ బంధీ నుంచి విడిపించి, సేఠ్?కు తగిన విధంగా బుద్ధి చెప్పారు. మంచి ఆహారంతో పాటు వైద్య పరీక్షలు కూడా నిర్వహించి, కొంత ఆర్థికంగా సహాయం చేశారు. నేను నా కుటుంబసభ్యులు పవన్? కల్యాణ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాం." –షాన్వాజ్, బాధితురాలవీడియో పెట్టేందుకు గల కారణాలు : ఆమె సోషల్ మీడియాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. అందులో ఆమె కన్నీటి పర్యంతమవుతూ, అక్కడ తాను అనుభవిస్తున్న వేధింపులను వివరించారు. తన యజమాని "సేఠ్" తనను ఒక గదిలో నిర్బంధించి నిరంతరం వేధింపులకు గురిచేశారని, అంతేకాకుండా ఆహారం, నీరు ఇవ్వకుండా శారీరకంగా దాడి చేశారని ఆమె ఆరోపించారు. తనకు స్వేచ్ఛగా మాట్లాడే సమయం కూడా దొరకడం లేదని, మరణం అంచున ఉన్నట్లు అనిపిస్తోందని చెబుతూ, తనను కాపాడాలని ఆమె ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?ను వేడుకుంది.తాను చనిపోతే, తన ముగ్గురు పిల్లలను చూసుకునేందుకు, ఆదుకునేందుకు ఎవరూ మిగలరని ఆమె వాపోయింది. తాను ఆ వీడియోను బాత్రూమ్‌లో రికార్డ్ చేశానని, ఒకవేళ తన యజమానికి అది తెలిస్తే అతను తనను చంపేస్తాడని భయపడుతున్నానని వెల్లడిస్తూ ఆమె తన ఆవేదనను వ్యక్తం చేసింది. కన్నీళ్లు ధారగా కారుతుండగా, తనను రక్షించాలని, తన ముగ్గురు పిల్లల భద్రత, రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి, మే 9:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది.పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.

## పశ్చిమ బెంగాల్ నూతన ముఖ్యమంత్రికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు

**అమరావతి:** పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ




బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది.

# పార్టీలను చీల్చడానికే ఈడీ, సీబీఐ దాడులు- బీజేపీపై కేజ్రీవాల్ ఫైర్



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ), సెంట్రల్? బ్యూరో ఆఫ్? ఇన్వెస్టిగేష న్(సీబీఐ) వంటి ఏజెన్సీలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని, వారిని బీజేపీలో చేరాలని బలవంతం చేస్తోందని మండిపడ్డారు. శనివారం పంజాబ్ మంత్రి సంజీవ్ అరోరా నివాసంలో ఈడీ దాడుల నేపథ్యంలో కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను, అవినీతి నిరోధానికి కాకుండా ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి వినియోగిస్తున్నారని కేజ్రీవాల్? ఆరోపించారు. రాజకీయ నేతలను బెదిరించి బీజేపీలో చేర్చడమే ఈ దాడుల అసలు ఉద్దేశమని ఆరోపించారు. సంజీవ్ అరోరాపై ఈడీ చర్యలు కూడా అదే దిశలో భాగమని పేర్కొన్నారు. ఇక, సంజీవ్ అరోరాకు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఈడీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. రూ. 100 కోట్ల మనీలాండరింగ్ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. దిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్ ప్రాంతాల్లోని ఐదు ప్రాంగణాల్లో ఈ దాడులు నిర్వహిస్తున్నారు. 'ఈడీ దాడుల అనంతరం మిత్తల్?ను బీజేపీలో చేర్చుకున్నారు'మరోవైపు, గత నెలలో అశోక్ మిత్తల్ ఇంటిపై జరిగిన ఈడీ దాడుల గురించి కూడా కేజ్రీవాల్? ప్రస్తావించారు. ఈడీ దాడులు చేసిన మరుసటి రోజే అశోక్ మిత్తల్?ను బీజేపీలో చేర్చుకున్నారని ఆయన గుర్తు చేశారు. అంటే, ఈడీ సోదాల అసలు ఉద్దేశం అక్రమ సంపద వెలికితీయడం కాదని, కేవలం ఆయన్ను దెబ్బతీసి, బీజేపీలోకి చేర్చుకోవడం కోసమే ఆ దాడులు జరిగాయని ఆరోపించారు. అయితే, సంజీవ్ అరోరా ఇంట్లో కూడా కొద్ది రోజుల క్రితం సోదాలు జరిగాయని, అయితే ఆయన బీజేపీలో చేరకపోవడంతో మళ్లీ మరోసారి ఈడీ దాడులు నిర్వహి స్తోందని కేజ్రీవాల్ పేర్కొన్నారు.' కేంద్రం పంజాబ్‌ను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచే స్తోంది'మరోవైపు, బంగాల్ ఎన్నిక లు ముగియగానే పంజాబ్‌లో ఈడీ దాడులు ప్రారంభమయ్యా యని కేజ్రీవాల్? ఆరోపించారు. గత కొన్నేళ్లుగా కేంద్రం పంజాబ్‌ను అనేక విధా లుగా ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. "పంజాబ్ జలాలపై దాడులు జరిగాయి. పంజాబ్ యూనివర్సిటీపై నియంత్రణ సాధించే ప్రయత్నాలు చేశారు. గ్రావీనియంత్రణ సాధించే ప్రయత్నాలు చేశారు. గ్రామీణాభివృద్ధి ుణాభివృద్ధి నిధులను నిలిపివేశారు. ఇప్పుడు వరుసగా ఈడీ దాడులతో రాష్ట్రాన్ని వేధిస్తున్నారు" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. పంజ ాబ్ గురువుల పుణ్యభూమిపంజాబ్ గురువుల పుణ్యభూమి అని కేజ్రీవాల్ అభివర్ణించారు. అయితే, కొన్ని వందల సంవత్సరాల క్రితం నేరాలు, అణచివేతల ద్వారా దేశాబ్ గురువుల పుణ్యభూమిపంజాబ్ గురువుల ంలోని అనేక ప్రాంతాలను ఔరంగజేబు తన నియంత్రణలోకి తీసుకున్నారని గుర్తుచేశారు. అనంతరం పంజాబ్‌కు వచ్చి గురువులపై ఘోరమైన అఘాయిత్యాలు పాల్పడ్డాడని పేర్కొన్నారు. కానీ గురువులు తమ త్యాగాల ద్వారా ఔరంగజేబును ఎదుర్కొని ప్రజలను రక్షించారని చెప్పారు. అయితే, ఇప్పుడు మోదీ కూడా మోసపూరితంగా దేశంలోని అనేక ప్రాంతాలను తన నియంత్రణలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఔరంగజేబు వలే మోదీజీ కూడా పంజాబీలపై అఘాయిత్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, పంజాబ్? గురువుల త్యాగం నుంచి స్ఫూర్తి పొంది, మోదీ అఘాయి త్యాలను ఎదుర్కొంటుందని చెప్పారు. కేజ్రీవాల్ వ్యాఖ్యపై స్పందించిన కేంద్ర మంత్రిఇదిలా ఉండగా, అరవింద్ కేజ్రీవాల్ చేసిన 'ఔరంగజేబు' వ్యాఖ్యపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. "అరవింద్ కేజ్రీవాల్ ప్రకటనపై స్పందించడం అంటే కేవలం సమయం వృథా చేయడమే అవుతుంది. భారత రాజకీయాల్లో ఆయన అధ్యాయం ముగిసిపోయింది. త్వరలోనే ఆయన పేరు కూడా కనుమరుగైపోతుంది. రాజకీయాల్లో కల్మషాన్ని వెదజల్లుతూ, రాజకీయ ప్రమాణాలను దిగజార్చారు. ప్రతిపక్షాలు ఇటువంటి ప్రతికూలతలకు అతీతంగా ఎదిగి, నిర్మాణాత్మక రాజకీయాలపై దృష్టి సారించాలి." అని మంత్రి కిరణ్? రిజిజు వ్యాఖ్యానించారు.

# కేరళ సీఎం అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ



**కేరళ** :కేరళ సీఎం ఎవరవుతారే విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. కేరళ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎంపిక పంచాయతీ ప్రస్తుతం ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి ఎవరనేది తేల్చేం దుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివా సంలో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశానికి రాహుల్ గాంధీ కూడా హాజ రయ్యారు. ప్రస్తుతం కేరళ సీఎం రేసులో వీడీ సతీశన్, రమేష్ చిన్నితలా, కేసీ వేణుగోపాల్ ఉన్నారు. ఇక ఖర్గే నివాసానికి కేరళ కాంగ్రెస్ ముఖ్యనేతలు కూడా చేరుకున్నారు. ఇప్పటికే ఈ విషయమై ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని పరిశీలకులు సేకరించారు. అనంతరం, ఎమ్మె ల్యేల అభిప్రాయాలపై అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. ఈ నేపథ్యంలో కేరళలో కీలకమైన నేతలతో చర్చించిన అనంతరం ఏఐసీసీ నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. కేరళ సీఎం ఎవరనే దానిపై ఈరోజు సాయంత్రానికి ఒక స్పష్టతఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్టు ` వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే.. సతీశన్, రమేశ్ చిన్నితలా, కేసీ వేణుగోపాల్‌కు మద్దతుగా రాష్ట్రంలో వారి మద్దతుదారులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ర్యాలీలు నిర్వహించడంతో పాటు అనేక ప్రాంతాల్లో తమ ప్రియతమ నాయ ుకుల బిల్‌బోర్డులు, పోస్టర్లు ఏర్పాటు చేశారు.

# తమిళనాడులో కృత్రిమ సంక్షోభం: భారత మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గి



**న్యూఢిల్లీ:** ప్రభుత్వం ఏర్పాటు విషయంలో తమిళనాడులో కొనసాగుతున్న ప్రతిష్టంభనను 'కృత్రిమ సంక్షోభం'గా సీనియర్ అడ్వకేట్, భారత మాజీ అటార్నీ జనరల్ ముకుల్ రోహత్గి అభివర్ణించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా టీవీకే చీఫ్ విజయ్‌ను గవర్నర్ ఆహ్వానించి ఉండాల్సిందని అన్నారు. తమిళనాడులోని రాజకీయ పరిస్థితిపై ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఇది రాజ్యాంగ సంక్షోభం పరిస్థితి కాదని, కృత్రిమ సంక్షోభమని చెప్పారు. మెజారిటీ మార్క్‌ను టీవీకే సాధించ నప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఫలితాలు వెలువడిన మొదటిరోజునే విజయ్‌ను గవర్నర్ కోరాల్సిందని రోహత్గి అభిప్రాయం వ్యక్తం చేశారు. 'మ్యాజిక్ నంబర్‌ను ఆయన సాధించి ఉండకపోవచ్చు. అదేమంత విషయం కాదు. రాజ్యాంగ సంప్రదాయాలకు ప్రకారం అతిపెద్ద పార్టీ నేతను ఆహ్వానించవచ్చు. ఒకటి రెండు వారాల్లో మద్దతు కూడగట్టుకుని స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించ వచ్చు. సభలో మెజారిటీ నిరూపించుకునే అవకాశం కల్పించవచ్చు. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా తగినంత బలం కూడగట్టుకుని ప్రభుత్వం కొనసాగించిన దాఖలాలు గతంలో కూడా ఉన్నాయి' అని రోహత్గి చెప్పారు. విశ్వాస పరీక్ష సమయంలో ఇతర పార్టీలు గైర్హాజరయినప్పుడు మైనారిటీ ప్రభుత్వం మనగడ సాగిస్తుందని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గతంలో చెప్పిన విషయాన్ని కూడా రోహత్గి ప్రస్తావించారు. 'మెజారిటీ మార్క్ 118 కావచ్చు, మరొకటి కావచ్చు. సంఖ్యాబలం చూపించమని పట్టుబట్టడం ద్వారా గవర్నర్ రాజ్యాంగ సంక్షోభాన్ని సృష్టిస్తుండటమే ఇప్పుడున్న అసలు సమస్య. ఇది పూర్తిగా తప్పు. బల నిరూపణ అసెంబ్లీలోనే కానీ, లోక్‌భవన్‌లో కాదు' అని రోహత్గి స్పష్టం చేశారు.

# 169 సెకన్లలో అలవోకగా శివతాండవ స్తోత్రాలు- మూడేళ్లకే జాన్వీకి రెండు ప్రపంచ రికార్డులు




**న్యూఢిల్లీ:** పిట్ట కొంచెం కూత ఘనం" అనే సామెతను నిజం చేస్తోంది జాన్వీ అనే చిన్నారి. వయసు కేవలం మూడేళ్లే అయినప్పటికీ, ఆమె ప్రతిభని చూస్తే పెద్దలను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ బాల మేధావి కేవలం 169 సెకన్లలో శివ తాండవ స్తోత్రాన్ని పఠించి ప్రపంచ రికార్డులను సృష్టించిం ది. అంతేకాకుండా క్లిష్టమైన సంస్కృత శ్లోకాలు, చతుష్పదాలను కూడా అలవోకగా కంఠస్థం చేసి అందరి ప్రశంసలు అందుకుంటోంది. అయితే జాన్వీకి ఇది రెండో ప్రపంచ రికార్డ్ కావడం విశేషం?.2 నిమిషాల 49 సెకన్లలో శివతాండవ స్తోత్రంరత్లాం జిల్లాకు చెందిన నరేంద్ర స్వామి, జయా సోనీ దంపతుల కుమార్తె జాన్వీ సోనీ. ఈ చిన్నారి కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే సంస్కృత శ్లోకాలు, శివతాండవ స్తోత్రాన్ని పూర్తిగా కంఠస్థం చేసి ప్రపంచ రికార్డు సాధించింది. ఇటీవల ఆమె 2 నిమిషాల 49 సెకన్లలో శివతాండవ స్తోత్రాన్ని నిరాటంకంగా పఠించి ఈ రికార్డు నెలకొల్పింది. ఈ ఘనతతో కుటుంబంతో పాటు నగరం, రాష్ట్రానికి కూడా పేరు తీసుకొచ్చిందిజాన్వి ప్రతిభ వెనక ఆమె కుటుంబ సభ్యుల కృషి ఎంతో ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆమె నాయనమ్మ ఊర్మిళా దేవి సోని నిరంతరం శ్లోకాలు నేర్పుతూ ప్రోత్సహించారని కుటుంబ సభ్యులు తెలిపారు. జయా సోనీ జాన్వీ శివతాండవ స్తోత్రాన్ని కంఠస్థం చేయించారని చెప్పారు. చిన్నప్పటి నుంచే జాన్వికి అసాధారణ జ్ఞాపకశక్తి ఉందని, ఒకసారి వినిపించిన విషయాన్ని వెంటనే గుర్తుంచుకుంటుందని ఆమె తండ్రి నరేంద్ర స్వామి తెలిపారు. హనుమాన్ చాలీసాతో మొదటి ప్రపంచ రికార్డ్

అయితే గతంలో జాన్వీ ఇలాంటి ఒక ప్రపంచ రికార్డ్?నే సాధించింది. గతేడాది సెప్టెంబర్ 1వ తేదీన, జాన్వి కేవలం 2 నిమిషాల 40 సెకన్లలో హనుమాన్ చాలీసా మొత్తాన్ని ఆగకుండా పఠించి తన మొదటి ప్రపంచ రికార్డు నెలకొల్పింది. సంస్కృతంలోని అనేక శ్లోకాలను కూడా జాన్వీ గుర్తుంచుకుంటుం దని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఈ అద్భుతమైన ప్రతిభతోనే జాన్వీ 'లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్', 'వెబ్ వరల్డ్ రికార్డ్స్?'లో చోటు సంపాదించుకుందని అన్నారు. అలాగే చిన్నారి ప్రత్యేక విజయానికి గాను స్వర్ణకార సంఘం, రత్లాం కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ జాన్వీని సత్కరించారని చెప్పారు. ప్రసపోలీసు సూపరింటెండెంట్ జాన్వీని స్తుతం జాన్వికి రామచరితమానస్‌తో పాటు మహిషాసుర మర్దిని స్తోత్రాన్ని కూడా కంఠస్థం చేయిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించాలని జాన్వి కుటుంబం ఆశిస్తోంది. కేంద్రమంత్రుల ప్రశంసలుచిన్నారి జాన్వి ప్రతిభ గురించి తెలుసుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమెను భోపాల్‌లోని తన నివాసానికి ఆహ్వానించి అభినందించారు. జాన్వికి ఆశీర్వాదాలు అందజేసి మూడు ప్రత్యేక రికార్డులను బహూకరించారు. జాన్వి అద్భుత ప్రతిభకు ముగ్ధుడైన మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జగదీశ్? దేవ్డా ఆమెను ఒడిలో కూర్చోబెట్టుకుని ప్రేమగా పలకరించారు. అనంతరం నగదు బహుమతిని అందజేసి అభినందించారు. 18 నెలల మరో చిన్నారి ప్రతిభఅలాగే బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన మరో 18 నెలల మరో చిన్నారి తన ప్రతిభతో రెండు ప్రపంచ రికార్డులను సాధించి అందరితో ఔరా అనిపించింది. సతీక్ష ఆదర్శ్ అనే ఈ చిన్నారి 50 నిమిషాల్లోనే వస్తువులు, జంతువులు, పండ్లు, కూరగాయలు, వృత్తులు, దేశాల జాతీయ జెండాలు, ప్రపంచ అద్భుతాలు, స్వాతంత్ర్య సమరయోధులు వంటి 330 ఫొటోలను చూసి గడగడా పేర్లు చెప్పేసింది. అలా వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఆమె పేరును నమోదు చేసుకుంది. పూర్తి కథనం కోసం ఈ లింక్?పై క్లిక్ చేయండి

# 'ఎక్కువ సీట్లు గెలిచినా ప్రతిపక్షంలోనే'- తమిళనాట 'హంగ్' వేళ 1997 నాటి బీజేపీ నేత ప్రసంగం వైరల్



తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడటంతో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. హీరో విజయ్‌కు చెందిన టీవీకే 107 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరి ంచినా, ప్రభుత్వ ఏర్పాటుకు అవస రమైన మ్యాజిక్ ఫిగర్ 118ని చేరుకునేందుకు చెమటో డ్చాల్సి వచ్చింది. చివరకు 5 సీట్లు కలిగిన కాంగ్రెస్, 2 సీట్లు కలిగిన సీపీఐ, 2 సీట్లు కలిగిన సీపీఎం, 2 సీట్లు కలిగిన వీసీకేల తో చేతులు కలపాల్సి వచ్చింది. 59 సీట్లతో రాష్ట్రంలో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచిన డీఎంకే ఈ ప్రభుత్వంలో భాగం కాలేదు. 47 సీట్లు కలిగిన మూడో అతిపెద్ద పార్టీ అన్నా డీఎంకే సైతం ప్రతిపక్షంలో కూర్చునేందుకే రెడీ అయింది. ఈ తరుణంలో దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో చేసిన ప్రసంగం వీడియో వైరల్ అవుతోంది. అందులోని అంశాలు హంగ్ సర్కారులోని సమీకరణాలను తేటతెల్లం చేసేలా, తమిళనాడు ప్రస్తుత పరిణామాలకు అద్దంపట్టేలా ఉన్నాయి. ఆ వివరాలను తెలుసుకుందాం. 13 రోజుల్లోనే వాజ్‌పేయి రాజీనామాహెచ్‌డీ దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో ప్రమోద్ మహాజన్ ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఆయన పదునైన పరిశీలనలతో పాటు హాస్యభరిత వ్యాఖ్యానాలూ ఉన్నాయి. ఈ ప్రసంగం గురించి తెలుసుకునే ముందు మనం ఆనాటి రాజకీయ సమీకరణాలపై ఒక అవగాహనకు రావాలి. 1996 లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీ కూడా సంపూర్ణ మెజారిటీని సాధించలేదు. బీజేపీ 161 ??సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయమని రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆహ్వానించా రు. శివసేనతో సహా అప్పటికే ఉన్న తన మిత్ర పక్షాలతో కలిసి బీజేపీ సుమారు 194 సీట్లను సాధించగలదని వాజ్‌పేయి అంచనా వేశారు. తమకు టీడీపీ, డీఎంకే, ఏజీపీ వంటి ప్రాంతీయ పార్టీల మద్దతు సైతం లభిస్తుందని ఆయన ఆశించారు. అయితే, ఆ పార్టీలు లౌకికవాదాన్ని సాకుగా చూపించి బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు నో చెప్పాయి. ఇక తమ ప్రభుత్వానికి మెజారిటీ లేదని స్పష్టమైనప్పుడు, వాజ్‌పేయి ఒక ముఖ్యమైన ప్రసంగం చేసి 13 రోజుల తర్వాత (1996, మే 28న) రాజీనామా చేశారు. దేవెగౌ డ సర్కారు న్న పాత కేసులలో దేవెగౌడ ప్రభుత్వం సీబీఐని రెచ్చగొడుతోందని సీతారాం కేసరి అనుమాని ంచారు. ఉపసంహరించుకోవడమే సరైన మార్గమని ఆయన నిర్ణయించుకున్నారు. 1997 మార్చి ఉపసంహరించుకోవడంతో దేవెగౌడ ప్రభుత్వం పడిపోయింది. ఏప్రిల్ 11న దేవెగౌడ విశ్వాస తీర్మానంలో ఓడిపోయి రాజీనామా చేశారు. ఈ విశ్వాస తీర్మానం సందర్భంగానే దివంగత బీజేపీ నేత ప్రమోద్ మహాజన్ లోక్‌సభలో అద్భుత ప్రసంగం చేశారు. 'నాది అతిపెద్ద పార్టీ.. ప్రతిపక్షంలో ఉన్నాను"నేను ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. నేను అతిపెద్ద పార్టీకి చెందినవాడిని, అయినా ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ బల్లవ్ పాణిగ్రాహి రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ఆ పార్టీ ప్రభుత్వంలో లేకపోయినా దానికి మద్దతు ఇస్తోంది. సీపీఐ(ఎం) ఎంపీ ఎంఏ బేబీ మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. యునైటెడ్ ఫ్రంట్ కూటమిలో ఉన్నా, ఆయన ప్రభుత్వంలో లేరు. ఎంపీ రమాకాంత్ ఖలప్ ఆయన పార్టీ (మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ)లోని ఏకైక సభ్యుడు. అయినప్పటికీ ఈ ప్రభుత్వంలో భాగంగా ఉన్నారు. ఇదెంతో విచిత్రమైన వైరుధ్యం. ఎందుకంటే అతిపెద్ద పార్టీ ప్రతిపక్షంలో ఉంది. కేంద్ర మంత్రి మండలిలో ఒకే ఒక ఎంపీని కలిగిన పార్టీ ఉంది. అంటే చిన్నచిన్న పార్టీలు కూడా ప్రభుత్వాన్ని శాసిస్తున్నాయి. ఇకపై ఇలాంటి మరిన్ని ఆశ్చర్యకరమైన పరిణామాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. పెద్దదే అయినప్పటికీ విచ్ఛిన్నమైన కూటమికి నాయకుడిగా దేవెగౌడ నిలిచారు' అని ప్రమోద్ మహాజన్ పేర్కొన్నారు.

# టీవీకే విడుదల చేసిన వీడియోపై స్పందించిన దినకరన్



**చెన్నై, మే 9:** టీవీకే పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే మన్నార్గుడి కామరాజ్ వీడియోపై అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం పార్టీ అధినేత దినకరన్ స్పందించారు. టీవీకే విడుదల చేసిన వీడియోపై అనుమానాలున్నాయని అన్నారు. మొత్తం వీడియోను ఎందుకు రిలీజ్ చేయటం లేదని ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీ ఎమ్మెల్యే లేఖను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. టీవీకే పార్టీ విడుదల చేసిన లేఖ తమది కాదన్నారు. కామరాజు పేరుతో ఫేక్ లెటర్‌ను గవర్నర్‌కు ఇచ్చారన్నారు. లేఖపై కామరాజు సంతకం పెట్టే వీడియోను ఎవరు ఎప్పుడు తీశారో చెప్పాలని డిమాండ్ చేశారు. వీడియో ఒరిజినల్ కాదన్న అనుమానం వ్యక్తం చేశారు. మొత్తం వీడియోను టీవీకే ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఫోర్జరీ లేఖపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. కాగా, శుక్రవారం అర్ధరాత్రి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తమ పార్టీ ఎమ్మెల్యే కామరాజ్ మద్దతు లేఖను విజయ్ గవర్నర్‌కు అందించటంపై టీటీవీ దినకరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్నార్గుడి ఎమ్మెల్యే కామరాజ్ అందుబాటులో లేరని, ఆయనను అపహరించి ఉండొచ్చని ఆయన ఆరోపించారు. అర్ధరాత్రి గవర్నర్‌ను కలిసి దీనిపై ఫిర్యాదు చేశారు. వీసీకే చీఫ్ తిరుమావళవన్‌తో విజయ్ భేటీప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మద్దతుకోరుతూ టీవీకే చీఫ్ విజయ్ వీసీకే చీఫ్ తిరుమావళవన్‌తో భేటీ అవ్వనున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి వీసీకే పార్టీకి చెందిన రెండు సీట్లు కీలకంగా మారాయి. వీసీకే మద్దతు ఇస్తే విజయ్ సీఎం అవ్వడానికి మార్గం సుగమం అవ్వనుంది.

# సీఎంగా సువేందు ప్రమాణ స్వీకారం.. మనసు మార్చుకున్న మమతా బెనర్జీ

**కోల్‌కతా, మే 9:** 'నాపై గెలిచింది బీజేపీ కాదు, ఎన్నికల కమిషన్. నేను రాజీనామా చేయను' అని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె ఇప్పటి వరకు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయలేదు. ఈ రోజు(శనివారం) సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మమతా బెనర్జీ మనసు మార్చుకున్నారు. తన ఎక్స్ ఖాతాలో బయోను మార్చారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ శాసనసభ) అని రాసుకున్నారు. అంతకు ముందు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అని ఉండేది. కాగా, ముఖ్యమంత్రి పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయకపోవడంతో గురువారం నాడు పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ ఆర్.ఎన్.రవి రద్దు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(2)(బి) ప్రకారం రాష్ట్ర శాసనసభను అధికారికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. 2026 మే 7 నుంచి ఈ ఆదేశాలు అమలవుతాయని గవర్నర్ తెలిపారు.

# అందుకే సువేందుకు సీఎం పీఠం- కుల, సంస్థాగత సమీకరణాల వ్యూహం



**బంగాల్:** బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రధానమ ంత్రి నరేం ద్ర మోదీ సమక్షంలో శనివారం సు వేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బంగాల్‌లో తొలి బీజేపీ సీఎంగా ఆయన రికార్డు సృష్టించారు. బంగాల్ బీజేపీలో ఆర్ఎ స్ఎస్ నేపథ్యం కలిగిన ఎమ్మెల్యేలు చాలామందే ఉన్నారు. కానీ ఆర్ఎస్ఎస్ నేపథ్యం లేని సువేం దు అధికారినే సీఎంగా బీజేపీ పెద్దలు ఎంపిక చేయడానికి కారణం ఏంటి? రాజకీయ, వ్యూహా త్మక, సామాజిక సమీకరణాలు ఏంటి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సువేందు సారథ్యంలో ఇప్పుడు బీజేపీ ఏ వర్గాలు, ప్రాంతాలపై ఫోకస్ పెట్టనుంది అసలు ఇప్పుడు బీజేపీ ముందున్న లక్ష్యాలు ఏంటి?2021లో నందిగ్రామ్‌లో, 2026లో భవానీపుర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీని ఓడించడం ద్వారా రాజకీ యాల్లో తన స్థాయిని సువేందు పెంచుకున్నారు. ఈ సంచలన విజయాలకు బహుమతిగా ఇప్పుడు సీఎం పదవి ఆయన్ను వరించింది. దీంతోపాటు సామాజిక సమీకరణాల పరంగా, సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో సువేందుకు కమలదళం పట్టం కట్టింది. తొలి ఓబీసీ సీఎంగా సువేందుబయటి పార్టీ, ఉన్నత వర్గాల పార్టీ అనే రాజకీయ అపవాదును బంగాల్‌లో చెరుపుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ రాష్ట్రంలో తొలి బీజేపీ సీఎం అయ్యే కులానికి చెందిన సువేందు అధికారికి ఇచ్చింది. రికార్డును సృష్టించారు. శుక్రవారం కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్వయంగా ప్రకటించారు. సువేందు అధికారి ముఖ్యమంత్రి అయితే బంగాల్‌లో బీజేపీ పూర్తిస్థాయిలో సంస్థాగతంగా బలోపేతం అవుతుందని నాయకత్వం భావిస్తోంది. బంగాల్ జనాభాలో సుమారు 10 శాతానికిపైగా మహిష్యా కులస్తులు ఉన్నారు. సువేందు అధికారి ఈ కులానికి చెందిన నాయకుడే. ఆయనకు సీఎంగా అవకాశాన్ని ఇవ్వడం ద్వారా మహిష్యా కులస్తులతో పాటు యావత్ ఓబీసీ వర్గం మనసులను బీజేపీ గెల్చుకుంది. ఇప్పటివరకు బంగాల్‌కు సీఎంలు అయిన నేతల జాబితాను చూస్తే, దాదాపు అందరూ బ్రాహ్మణ, కాయస్థ లేదా బైద్య వంటి అగ్రవర్ణాలకు చెందినవారే ఉన్నారు.

# తమిళనాట భేతాళ ప్రశ్నలు...??



తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగాచూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఒకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.



## తమిళనాట కొనసాగుతున్న సందిగ్ధత

**• విజయ్ తీరుపై డిఎంకె ఆగ్రహం**

**చెన్నై,మే9:** తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది.రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాలని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందేనన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులుపడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోంద న్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతాయన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు.

## అతిపెద్ద పార్టీ అయినా ప్రతిపక్షంలో ఉన్నాం

**• పార్లమెంటులో ప్రమోద్ మహాజన్ ఛతురోక్తులు**

**న్యూఢిల్లీ,మే9:** భారత రాజకీయాలపై దివంగత భాజపా నేత ప్రమోద్ మహాజన్ గతంలో ఓసారి పార్లమెంటులో చేసిన ప్రసంగం ప్రస్తుతం వైరల్‌గా మారింది. వాజ్‌పేయ్ 13 రోజుల పాలన అనంతరం మెజార్టీ నిరూపిచుకోవడంలో విఫలం కావడంతో విపక్షంలో కూర్చుకున్నారు. 1997 ఏప్రిల్ 11న లోక్‌సభలో విశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా నాటి భాజపా నేత ప్రమోద్ మహాజన్ ప్రసంగిస్తూ సంకీర్ణ రాజకీయాల్లో వైరుధ్యాల గురించి తనదైన శైలిలో వివరించారు. ఈ క్రమంలో గతంలో పార్లమెంటరీ బృందం చైనా పర్యటన విషయాలను ఉదహరించారు. భారత ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని తెలుసుకునేందుకు చైనా ప్రతినిధులు ఆసక్తి చూపించారని.. వారికి ఆ విషయాలను ప్రమోద్ వివరించిన తీరు సభలో హాస్యం పండించింది. నేను



ప్రమోద్ మహాజన్. లోక్‌సభ సభ్యుడిని. అతిపెద్ద రాజకీయ పార్టీకి చెందిన నేతను. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నాను. కాంగ్రెస్ ఎంపీ శ్రీబల్లవ్ పాణిగ్రహీని చూపిస్తూ.. ఆయన రెండో అతిపెద్ద పార్టీకి చెందినవారు. ప్రభుత్వం బయట ఉన్నప్పటికీ.. ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. సీపీఎం నేత ఎంఏ బేబీని పరిచయం చేస్తూ.. ఆయన మూడో అతిపెద్ద పార్టీకి చెందినవారు. కూటమిలో ఉన్నారు కానీ ప్రభుత్వంలో లేరు. చివరగా.. రమాకాంత్ ఖలాప్ (నాడు మహారాష్ట్రవాదీ గోమంతక్ పార్టీ నేత). ఆ పార్టీకి చెందిన ఒకే ఒక సభ్యుడు. కానీ, ప్రభుత్వంలో ఉన్నారు‘ అని ప్రమోద్ మహాజన్ వివరించడంతో సభలో నవ్వులు విరిశాయి. 1996 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద రాజకీయ పార్టీగా భాజపా అవతరించినప్పటికీ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ రాలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు నాటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆహ్వానించడంతో వాజ్‌పేయీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ప్రాంతీయ పార్టీల మద్దతు లభిస్తుందని ఆయన భావించినప్పటికీ.. వారు తోడుగా నిలవకపోవడంతో ప్రభుత్వం కూలిపోయింది. దీంతో 13 రోజులకే వాజ్‌పేయీ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత భాజపా, కాంగ్రెస్ మినహా మిగతా పార్టీలు యునైటెడ్ ఫ్రంట్‌గా ఏర్పాటవగా దేవెగౌడ ప్రధాని అయ్యారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఈ ప్రభుత్వానికి వెలుపలి నుంచి మద్దతు ప్రకటించింది.

## మలమల మాడే ఎండల్లో... దినదిన గండంగా రైతులు!

వరి కోతలు కోసి ఇరవై ఏడురోజులు దాటింది. ఇరవై రోజుల వరకు కొనుగోలు చేసే నాథుడే లేడు. ప్రతిరోజు ఎండల్లో వడ్లను ఎండబెట్టడం కొరకు నేర్పుతూ కుప్పలు పోస్తూ మండేఎండల్లో శ్రమిస్తూ రైతులు వడదెబ్బకు తల్లడిల్లి పోతున్నారు. కేంద్రంలోని బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వరి కొనుగోలు చేయమని మొండికేసింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో ఏమి పట్టనట్లు ఉదాసీనంగా ఉంది. లక్షలాదిమంది తెలంగాణ, దేశంలోని రైతాంగం దిక్కుతోచక ఎండల్లో వరి కుప్పల మధ్యనే ఇంటిల్లిపాది, కూలీల జీవితం గడిచిపోతోంది. వరి కుప్పలు కాంటాలు వేసి లారీలలో మిల్లులకు చేర్చే విలువైన కాలంలో ఇరవై రోజులు వృథాగా గడిచిపోయింది. తెలంగాణలో ప్రతి 40 కిలోల బస్తాకు మిల్లర్లు వడ్లు కేజీల చొప్పున దర్జాగా దోచుకుంటున్నారు. అంటే ప్రతి క్వింటాల్‌కు 8 కిలోల చొప్పున దిగ్గోస్తున్నారు. ప్రతి రైతు క్వింటాలుకు 190 రూపాయలు మిల్లర్లకు అర్పిస్తున్నారు. తెలంగాణలో మొత్తం వరి ధాన్యం సేకరణ ను గణిస్తే మిల్లర్ల రూ.వేల కోట్ల భారీ దోపిడీ తెలుతుంది.కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యం కాంటా కోసం క్వింటాలకు అరవై రూపాయలు ప్రతి రైతు అధికారికంగా హమాలీ చెల్లిస్తున్నారు. క్వింటాలుకు 8 కిలోల మిల్లర్ల దోపిడీ 190 రూపాయలు. క్వింటాలకు మిల్లు వద్ద హమాలీ దోపిడీ రెండు రూపాయలు.ఈ లెక్కన ప్రతి క్వింటాలుకు రైతు 252 రూపాయలు, వంద క్వింటాళ్లకు ప్రతి రైతు 26,200 నష్టపోతున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఆదివారం



కురిసిన అకాల వర్షాలు రైతులకు ఎనలేని నష్టాన్ని మిగిల్చాయి. కల్లాళ్లు, కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట తడిసిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరయ్యారు. మామిడి, నిమ్మ, బత్తాయి తోటల్లో కాయలు నేలరాలి భారీ నష్టం వాటిల్లింది. సూర్యాపేటలో ధాన్యం నీటి పాలయ్యింది. ఖమ్మం, కొత్తగూడెం అనేక జిల్లాల్లో వర్షాలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. మహబూబాబాద్ జిల్లా కొరివి మండలం సోధన పల్లి కొనుగోలు కేంద్రంలో తడుస్తున్న ధాన్యాన్ని రక్షించుకునేందుకు టార్పాలిన్ కప్పుతుండగా పిడుగుపాటుకు గుర్రై రైతు నీలం వెంకన్న మృతి చెందాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యాన్ని ఆరబెట్టిన గౌరయ్య సాయంత్రం నాలుగు గంటల సమయంలో మబ్బులు పడుతుండడంతో ధాన్యాన్ని కుప్పపోస్తూ కుప్పకూలిపోయాడు. రైతుల ఈ దుస్థితికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలి.

**గోనె సంచులు లేవు.. గోదాములు లేవు**

రాష్ట్రంలో మక్కల అమ్మకం రైతులకు పెనుగండంగా మారింది. మద్దతు ధర 2400 ఉంటే, బహిరంగ మార్కెట్లో మక్కలు క్వింటాలుకు 1600-1700 పలుకుతుంది. మద్దతు ధర కంటే రూ.800 ప్రతి రైతు క్వింటాలుకు నష్టపోతున్నారు. రైతు సంఘాలు ప్రతిపక్షాల ఒత్తిడి మేరకు మక్కల కొనుగోలు బాధ్యతను మార్క్‌ఫెడ్‌కు అప్పగించారు.

నిలువకు మౌలిక సదుపాయాలు గోదాములు లేకపోవడం వల్ల మార్క్‌ఫెడ్, ప్యాక్స్ సహకార సంఘాలకు దిన దిన గండంగా మారింది. రాష్ట్రంలో గత యాసంగిలో నాలుగు లక్షల ఎకరాల మక్కల సాగైతే, ఈ యాసంగిలో రైతులు 16.25 లక్షల ఎకరాలలో మక్కలు సాగు చేశారు. ప్రతి ఎకరాకు 23.50 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. అలా 43.2 0 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలు ఉత్పత్తి కావడంతో మార్క్‌ఫెడ్ తల పట్టుకుంది.గోనె సంచులు లేవు. సంచుల సరఫరా కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. గోనె సంచులు తీసుకువచ్చిన రైతుల మక్కలను మాత్రమే ప్యాక్స్ సంఘాల నాయకులు కాంటాలు వేస్తున్నారు. హమాలీల సమస్య తీవ్రంగా ఉంది. గోదాములు లేక కాంట వేసిన మక్కలను నిలువ చేయడం మార్క్ ఫెడ్ కు ప్రధాన సమస్యగా మారింది.

## ఎక్స్ బయోను అప్‌డేట్ చేసిన మమత

**• మాజీ సిఎంగా పేరు మర్చుకున్న దీదీ**



**కోల్‌కతా,మే9:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమతా బెనర్జీ.. ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో భాజపా సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో.. ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన మమత ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేందుకు నిరాకరించారు. ఆ తర్వాత మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. నేడు రాష్ట్ర సీఎంగా భాజపా (నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు. అంతకుముందు 'పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి' అని మాత్రమే ఉండేది.

# అమ్మ ఓ సెర్చ్ లైట్

**(10 మే "మాతృ దినోత్సవం" సందర్భంగా)**

అమ్మ ఓ అద్భుత సెర్చ్ లైట్..
నేను వెతుకుతున్న పెన్ను..
అక్క చెల్లెలికి కనిపించని జడ పిన్ను..
నాన్న యాది మరిచిన కళ్ల అద్దాలు..
తాతయ్య దాచిన పెట్టిన బీడీ కట్టలు..
అన్నింటినీ చీకట్లో సహితం..
అమ్మ సెర్చ్ లైట్‌లా వెతికి పెడుతుంది
అమ్మతనానికి అదో అద్భుత కళ !

అమ్మ దాచినదేదీ ఎవ్వరికీ దొరకదు..
అమ్మ పోపు పెట్టెలో దాచిన బాధలు
డబ్బాల వెనుక దాచిన శరీర నొప్పులు
దిండులో దాచిన కన్నీళ్లు..
అన్నింటినీ ఎవరూ గుర్తించలేని..
స్థానాల్లో అమ్మ దాచిపెట్టి..
నవ్వుల పువ్వులనే ప్రదర్శిస్తుంది
అమ్మ వద్ద ఉన్న సెర్చ్ లైట్..
మన ఎవ్వరి వద్దా లేదు కదా !

అమ్మ మనసు అనంత ఆకాశమంత
ఆకాశం సదా మౌనంగానే ఉంటుంది
అమ్మ మనసులో అదృశ్య ఆవేదనలు
కుటుంబ సమస్యల కారుమబ్బులు
ఉరుములతో కూడిన కష్టనష్టాలు
అనుకోని ఆపదల అకాలవర్ష వడగళ్లు
ప్రమాదాల పిడుగుల ప్రతికూలతలు
క్షణకాల మెరుపుల శుభవార్తల వెలుగులు
అయినా అమ్మ ముఖంపై చిరునవ్వులు !

అమాయకత్వాన్ని ప్రదర్శించే మేధావి
లోకజ్ఞానంలో ఆమె అసమాన ప్రతిభ
తన ప్రేమ స్పర్శలే రుగ్మతలకు లేపనాలు
ఆమె చేయి పడిన వంట అమృతం
కుటుంబ అనుబంధ తీగకు తల్లే పందిరి
ఆమె ఆవేశం క్షణాల్లో ఆవిరై ఆనందవర్షాలు
అమ్మ లేని గృహం అనాథాశ్రమం !

మధుపాలీ

# "అమ్మ వెలుగే ప్రపంచం"



"అమ్మ" అనే పదం వినగానే మనసులో ఒక అపారమైన ప్రేమ, త్యాగం, మమత, భద్రత గుర్తుకొస్తాయి. ఈ ప్రపంచంలో ప్రతి మనిషి జీవన ప్రయాణానికి ఆరంభం అమ్మ ఒడిలోనే మొదలవుతుంది. తల్లి కేవలం ఒక వ్యక్తి కాదు... కుటుంబాన్ని నిలబెట్టే శక్తి, సమాజాన్ని మలిచే మూలం, మానవత్వాన్ని నేర్పించే మొదటి గురువు. అందుకే మాతృదినోత్సవం అనేది కేవలం ఒక రోజు జరుపుకునే పండుగ మాత్రమే కాదు, తల్లి చేసిన త్యాగాలను గుర్తుచేసుకునే భావోద్వేగ క్షణం. మాతృ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే నెల రెండవ ఆదివారం జరుపుకుంటారు. తల్లి ప్రేమ, త్యాగం, సేవలను గౌరవిస్తూ ఈ ప్రత్యేక దినోత్సవాన్నిప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆచారం మొదటగా అమెరికా దేశంలో ప్రారంభమైంది. తన తల్లి సేవలను స్మరించుకోవాలనే ఉద్దేశంతో అన్నా జార్విస్ అనే మహిళ 1908 సంవత్సరంలో మొదటిసారిగా మాతృదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. అనంతరం 1914లో అమెరికా ప్రభుత్వం మే నెల రెండవ ఆదివారాన్ని అధికారికంగా "మదర్స్ డే"గా ప్రకటించింది. అప్పటి నుంచి అనేక దేశాలు ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తూ తల్లుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తపరుస్తున్నాయి. భారతదేశంలో కూడా మాతృదినోత్సవం కుటుంబ బంధాలను, తల్లి ప్రేమను గుర్తుచేసే భావోద్వేగ దినంగా మారింది.మన భారతీయ సంస్కృతిలో తల్లికి ఎంతో గొప్ప స్థానం కల్పించారు. "మాతృ దేవో భవ" అనే వాక్యం తల్లి స్థానాన్ని ఎంత గొప్పగా చాటుతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక బిడ్డకు మొదటి మాట నేర్పేది అమ్మే... మొదటి అడుగు వేయించే చేయి కూడా అమ్మదే. జీవితంలో ఎదురయ్యే కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రోత్సహించే శక్తి కూడా తల్లిదే. తన బాధలను దాచిపెట్టి కుటుంబ సంతోషం కోసం చిరునవ్వుతో జీవించే మహోన్నత వ్యక్తిత్వం అమ్మది.ఒక మహిళ జీవితాన్ని పరిశీలిస్తే ఎన్నో బాధ్యతలతో నిండిన ప్రయాణం కనిపిస్తుంది. బాల్యంలో కుమార్తెగా, తర్వాత అక్కగా, భార్యగా, తల్లిగా అనేక పాత్రలను సమర్థంగా నిర్వహిస్తూ కుటుంబాన్ని ముందుకు నడిపిస్తుంది. ప్రతి ఇంటి అభివృద్ధి వెనుక ఒక మహిళ కృషి తప్పకుండా ఉంటుంది. ఆమె ప్రేమలో స్వార్థం ఉండదు. ఆమె సేవలో అలసట కనిపించదు. కుటుంబ సభ్యుల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ జీవించే మహత్తర మనసు తల్లిదే.నేటి కాలంలో మహిళలు విద్య, వైద్యం, విజ్ఞానం, సాహిత్యం, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం వంటి ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతున్నారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమై ఉన్న మహిళలు నేడు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతూ తమ ఆత్మవిశ్వాసాన్ని నిరూపిస్తున్నారు. ఇది సమాజంలో వచ్చిన సానుకూల మార్పుకు నిదర్శనం.అయితే మహిళల గౌరవం, భద్రత విషయంలో ఇంకా సమాజం మరింత బాధ్యతగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రతి ఇంట్లో చిన్నప్పటి నుంచే అమ్మాయిలను గౌరవించడం, సమానత్వ భావన పెంపొందించడం అవసరం. ఒక తల్లిని గౌరవించే మనసు పెరిగితే సమాజంలో మహిళలపై అన్యాయం తగ్గుతుంది. మహిళల అభిప్రాయాలను వినడం, వారి ఆశయాలకు ప్రోత్సాహం ఇవ్వడం ప్రతి కుటుంబ బాధ్యత కావాలి.మాతృదినోత్సవం సందర్భంగా కేవలం బహుమతులు ఇవ్వడం మాత్రమే కాదు, తల్లి కష్టాన్ని అర్థం చేసుకోవడం మరింత ముఖ్యము. ఆమె ఆరోగ్యం గురించి ఆలోచించడం, ఆమెకు విశ్రాంతి ఇవ్వడం, ప్రేమతో మాట్లాడటం, ఆమె భావాలను గౌరవించడం నిజమైన కృతజ్ఞత. తల్లి మన కోసం ఎన్నో త్యాగాలు చేస్తుంది. కానీ ప్రతిఫలంగా కోరుకునేది మాత్రం మన ప్రేమ, మన సంతోషం మాత్రమే. ఈ యాంత్రిక ప్రపంచంలో సంబంధాలు క్రమంగా దూరమవుతున్న తరుణంలో తల్లి ప్రేమ మాత్రం ఎప్పటికీ చెరిగిపోని అనుబంధంగా నిలుస్తుంది. ఎన్ని విజయాలు సాధించినా, ఎన్ని ఎత్తులు చేరుకున్నా... మనసుకు నిజమైన ప్రశాంతత అమ్మ ఒడిలోనే దొరుకుతుంది. అందుకే ప్రతి రోజు తల్లిని గౌరవించే రోజుగా మారాలి.ప్రపంచానికి వెలుగునిచ్చేది సూర్యుడు అయితే... ప్రతి మనిషి జీవితానికి వెలుగునిచ్చేది అమ్మ. ఆమె ప్రేమకు కొలమానం లేదు. ఆమె త్యాగానికి ప్రతిఫలం లేదు. అలాంటి మహోన్నత మాతృమూర్తులకు మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ గౌరవంగా జీవించే సమాజం నిర్మాణం మన అందరి బాధ్యతగా మారాలని ఆకాంక్షిద్దాం. చిటికెన కిరణ్ కుమార్ సెల్ :9490841284

## హాలో దేవతల విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు

**శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**







**జగయ్యపేట్ట నియోజకవర్గం మే 10** పెనుగంచిప్రోలు మండలం, నవాబుపేట గ్రామంలోని ముత్యాలమ్మ, గంటలమ్మ, ఎల్లమ్మ, పోతురాజు, పోలేరమ్మ విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవంలో శాసనసభ్యులు ఒ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్ల ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ - అనంత ప్రేమ

**(10 మే "జాతీయ మాతృ దినోత్సవం" సందర్భంగా)**

అమ్మ లేని జన్మ లేదు. అమ్మే కదా ఆది గురువు. అమ్మ పదానికి వైరి లేరు. అమ్మ అంటే దైవ సమానం. అమ్మను తలవని రోజు లేదు. అమ్మ ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు. అమ్మ పాల కన్న పోషకాహారం లేదు. అమ్మ లేని బతుకు లేదు. అమ్మ దీవెన కన్న అమూల్యమైంది లేదు. నా జన్మకు తను పునర్జన్మను పొంది, నా నవ్వులకు తానే ఇంధనం వలె కరిగి, నా తొలి పలుకులకు ఆది గురువై, నా ఆకలి తెలిసిన ఏకైక అమృత హస్తమై, నా చిరునవ్వులతోనే తాను కడుపు నింపుకుంటూ నా నీడలా నిలిచింది అమ్మ. కుటుంబాన్ని ఏకం చేసే మహాశక్తి అమ్మ. ఇంటి గడపకు పూసిన పసుపు పారాణి అమ్మ. అన్నామృత వర్షిణి అమ్మ. బొడ్డు పేగు బంధం రుచి చూపినా, మమతానురాగాలు పంచినా, ఇసుమంతైనా కృతజ్ఞతను ఆశించని అపురూప దేవత అమ్మ. ఆమె చల్లని ఒడి, ప్రశాంతతను పంచే గుడి. పిల్లల గుండెల్లో కొలువైన దేవత అమ్మ. పిల్లల ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయించగ నేర్పరి అమ్మ. 'అమ్మ' అనే మాట అనిర్వచనీయమైన ఓ అద్భుత భావన. అమ్మ హృదయం హిమాయమంత చల్లదనం. ఆవేశమెరుగక బేషరతుగా ప్రేమలు పంచే అమాయక త్యాగశీలి అమ్మ. అపురూప ప్రేమకు ప్రతిరూపమే అమ్మ. అమ్మ ప్రేమ, అమ్మ రొమ్ము పాలు అత్యంత స్వచ్ఛమైనవి. పిల్లల ఉనికి, పిల్లల ఊపిరి అమ్మే. అమ్మకు అభయహస్తం నాన్న. అమ్మ ప్రేమను తత్‌సమానం లేదు.

జాతీయ మాతృ దినోత్సవం:

ఆకాశమంత అనురాగం, అంతరిక్షమంత సహనం, ఎవరెస్టుతో వ్యక్తిత్వం, మహోన్నత ప్రేమ శిఖరం అమ్మ. మాతృమూర్తి త్యాగానికి ప్రత్యామ్నాయం లేదు. అమ్మను నిత్యం మనసులో కొలుచుకున్నప్పటికీ ప్రతి ఏట మే మాసం 2వ ఆదివారం, అనగా 10 మే 2026 రోజున ప్రపంచవ్యాప్తంగా "జాతీయ మాతృదినోత్సవం" లేదా "నేషనల్ మదర్స్ డే" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. జాతీయ మాతృ దినోత్సవం -2026 ఇతివృత్తంగా "గొప్ప భారం దించడం" అనబడే అంశాన్ని తీసుకొని తల్లి మోస్తున్న భారీ మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని ప్రచారం చేస్తున్నారు. 1914లో అమెరికన్ అన్నా జార్విస్ ప్రారంభించిన మాతృ దినోత్సవం రోజుల ప్రతి ఒక్కరు తమ అమ్మ పాదాల చెంతకు చేరి, పాదాలకు నమస్కరించి, ఆమె అమూల్య దీవెనలు పొంది అమ్మ ముఖంలో స్వచ్ఛమైన నవ్వులను చూద్దాం. మాతృదినోత్సవ శుభవేళ అమ్మతో విహారయాత్ర, కలిసి వంట చేయడం, చిన్నపాటి ఫోటో ఆల్బంను అమ్మ ఒడిలో పడుకొని చూడడం, లాంగ్ డ్రైవ్ వెళ్లడం, రోజంతా కలిసి గడపడం, అమ్మకు నచ్చిన బహుమతులు లేదా గ్రీటింగ్ కార్డులు ఇవ్వడం లాంటివి చేయవచ్చు. అమ్మతో గడపడం అసాధ్యం అయిన సందర్భాల్లో వీడియో మెసేజ్ పంపడం, ఈ-గ్రీటింగ్ కార్డులు పంపడం, అమ్మకు ఇష్టమైన పూలతో బొకే పంపడం, డిజిటల్ ఫోటో ఫ్రేమ్‌లు పంపడం చేయవచ్చు.

తల్లి రుణం తీర్చుకోలేనిది:

అమ్మ ప్రేమను వ్యక్తం చేయడానికి అక్షరాలు చాలవు. నవమాసాలు మోసి, ప్రసవ వేదన భరించి, ఆలనాపాలనా చూసి, అన్నీ తానై సేవలు చేసిన తల్లికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలం. మన ముందు నిలిచిన ఆది దేవుళ్లు అమ్మనాన్నలు మాత్రమే. నిస్వార్థతకు, నిజాయితీ కలిగిన ప్రేమకు, కొండంత త్యాగశీలతకు, అనిర్వచనీయ సురక్ష కవచాన్ని నిర్మించడానికి నిలువెత్తు నిదర్శనం అమ్మ. అమ్మకు పదవి విరమణ లేదు. పిల్లల కోసం తపించని రోజు ఉండదు. పిల్లల సేవలో అలసట ఎరుగదు. అమ్మ చనుబాల కన్న అమృతం లేదు. అమ్మ చేతి ముద్ద కన్న రుచి మరొకటి లేదు. బిడ్డ జీవితంలో ఉపాధ్యాయురాలు పాఠ్యాంశాలను నేర్పితే, అనంతజ్ఞాని వలె అమ్మ జీవిత పాఠాలను నేర్పుతుంది. బిడ్డకు తడబడే బుడిబుడి తొలి అడుగులు వేయడం నేర్పుతుంది. నిరక్షరాస్యులు తానైన అనంత లోకజ్ఞానాన్ని అమ్మ నూరి పోస్తుంది, తొలి పలుకులు నేర్పుతుంది. కలికాలం సుఖ సంతోషాలతో ఉండమని దీవిస్తుంది, దాని కోసం ఆరాటపోరాటాలు చేస్తుంది. అమ్మ కొంగు బిడ్డకు ఊతకర్ర, కొండంత అండ. చంక నెత్తుకొని లోకాన్ని పరిచయం చేస్తుంది. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథిదేవోభవ అన్న పెద్దలు సైతం తొలి గౌరవం అమ్మకే ఇచ్చారు. కింద పడిన ప్రతి సారి లేచి నడవమని చెప్పకనే జీవన పోరాటాన్ని నేర్పుతుంది. తల్లి నిస్వార్థ ప్రేమకు ప్రతీక. పిల్లల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తుంది అమ్మ. దయ, కరుణ, త్యాగం, నిస్వార్థం, ప్రేమల నిలువెత్తు కలబోత అమ్మ. పదాలు తెలియని పెదవులకు అమృత వాక్యం అమ్మ. అమ్మ చల్లని ఒడిలో మొదలైన జన్మ ఆసాంతం గెలుపోటముల తాపాల మిశ్రమమే. అనేక రకాల ప్రేమల్లో స్వచ్ఛమైనది తల్లి ప్రేమ. అమ్మంటే త్యాగమే కాదు, ఓ విలక్షణ వ్యక్తిత్వం, ఆశావహ దృక్కోణం. అమ్మ ఓ అనంత విశ్వవిద్యాలయం, ఓ తడారని ప్రేమామృతం. మనం ఏడుస్తున్నపుడు ప్రసవ వేదన మరిచి అమ్మ సంతోషపడే క్షణాలు మనం పుట్టిన తొలి గడియలు మాత్రమే. అమ్మ కడుపు చల్లగా, అమ్మ మనసు నిండుగా, అమ్మ ఒడి మెత్తగా, అమ్మ ప్రేమ స్వచ్ఛంగా ఉంటుందని మనందరికీ తెలుసు.

కాలం మారుతోంది. తరాలు మారుతున్నాయి. విలువలు కొత్త రూపం దాల్చుతున్నాయి. ప్రేమకు నిర్వచనం మారుతున్నది. స్నేహ భావాలు బలహీన పడుతున్నాయి. అను బంధాలు పతనం అవుతున్నాయి. అన్నీ సంపద చుట్టు తిరుగుతున్నాయి. కాని అమ్మ ప్రేమ మాత్రం కాలకాలం సుస్థిరం, శాశ్వతం. నేటి వేగవంతమైన జీవన పోరాటంలో అమ్మతో నిత్యం గడపడం భారత కుటుంబాల్లో సహితం అసాధ్యంగా తోస్తున్నది. అమ్మనాన్నలు విడాకులు తీసుకున్నా అమ్మ ప్రేమ మాత్రం చెక్కు చెదరని విలక్షణ అమూల్య నిధి. అమ్మను మది మందిరంలో ప్రతిష్ఠించుకొని, ఆమె దీవెనల మాటల మూటలను నెత్తిన పెట్టుకొని,అమ్మ ఆశయ సాధనకు కృషి చేద్దాం. అమ్మ ముఖంలో ఆనందాల సింగిడి వెలవడానికి మనం నేడే కారణం అవుదాం. అమ్మకు మనసారా కృతజ్ఞతల ప్రేమ పూల మాలలు వేద్దాం. అమ్మ నీ పాదాలకు వందనం, నీవు లేని మా బతుకు నిస్సారం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# భారత తొలి స్పేస్-టెక్ యూనికార్న్ : స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాదు కేంద్రంగా ప్రైవేట్ రంగంలో నిర్వహించబడుతున్న 'స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్' స్పేస్-టెక్ కంపెనీ ఇటీవలే ఈ రంగంలో భారత్‌తోనే తొలి యూనికార్న్ సంస్థగా ఎదగడం మనందరికీ గర్వకారణం. 2018 కొద్ది మంది అంతరిక్ష శాస్త్రజ్ఞులతో హైదరాబాద్?లో ప్రారంభమైన "స్కైరూట్ ఏరోస్పేస్" సంస్థ అనతి కాలంలోనే దినదినాభివృద్ధిని చెందుతూ 07 మే 2026న ఇతర ప్రైవేట్ కంపెనీల (రామ్ శ్రీరామ్ షెర్పాలో, సింగపూర్‌కు చెందిన జిఐసి, బ్లాక్ రాక్, గ్రీన్‌తో గ్రూపు, అర్కమ్ వెంచర్స్, ప్లేబుక్ పార్ట్‌వర్స్, సాంఖ్య ఫ్యామిలీ ఆఫీస్ లాంటి ప్రైవేట్ సంస్థలు) పెట్టుబడులతో 1.1 బిలియన్ల విలువైన సంస్థగా ఎదిగి యూనికార్న్ స్టార్టప్ కంపెనీగా గుర్తింపును పొందింది. స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ అంతరిక్ష సంస్థ 2023లో 519 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా నిలిచిన విషయం మనకు తెలుసు. 2018లో ప్రారంభమైన చిన్న అంకుర సంస్థ నుంచి నేటి యూనికార్న్ సంస్థ స్థాయి వరకు స్కైరూట్ ఏరోస్పేస్ చేసిన ప్రయాణం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

తొలి భారతీయ ప్రైవేట అంతరిక్ష టెక్నాలజీ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్:

ఒక బిలియన్ లేదా అంత కన్న ఎక్కువ విలువ కలిగిన స్టార్టప్ కంపెనీలను యూనికార్న్ సంస్థలుగా భారత ప్రభుత్వం గుర్తించడం జరుగుతోంది. భారత యూనికార్న్ సంస్థల జాబితాలో చేరిన తొలి ప్రైవేట్ స్పేస్-టెక్ సంస్థగా స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ నిలవడం మన హైదరాబాద్? వాసులకు సంతోషదాయకం. మే 2026 నాటికి భారతదేశంలో 120కి పైగా యూనికార్న్ స్టార్టప్‌లతో ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా భారత్ నిలుస్తున్నది. ఇప్పటి వరకు యూనికార్న్ స్టార్టప్ స్థాయికి చేరిన కంపెనీల్లో ఫిన్‌టెక్, ఈ-కామర్స్, క్విక్ కామర్స్, ఎంటర్‌ప్రైజ్ టెక్, సాస్, ఎనర్జీ, రవాణా, హోటల్స్ లాంటి రంగాలకు చెందినవిగా గుర్తించాం. ఇదే యూనికార్న్ జాబితాలో మొదటిసారి అంతరిక్ష రంగానికి చెందిన ప్రైవేట్ స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ చేరడం ముదావహం. భారత్‌లో ఉన్న 120కి పైగా యూనికార్న్ స్టార్టప్ కంపెనీలు బెంగుళూరు, గురుగ్రామ్, ముంబై, హైదరాబాద్? లాంటి మహానగరాల్లో ప్రారంభం కావడం గమనిస్తున్నాం. ఈ స్టార్టప్‌లు డిజిటల్ ఇండియా, డిజిటల్ చెల్లింపులు, వినూత్న సేవలను అందించడం ద్వారా ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్రను పోషిస్తున్నాయి.

స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ ప్రయాణం :

ఒక ప్రైవేట్ భారతీయ ఏరోస్పేస్ తయారీ, వాణిజ్య ప్రయోగ సేవల ప్రదాతగా స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా చిన్న-బరువు ప్రయోగ వాహనాలను (లాంచ్ వెహికిల్స్) అభివృద్ధి చేయడానికి ఈ కంపెనీ కృషి చేస్తున్నది. 12 జూన్ 2018న ఇస్రోలో పని చేసి అనుభవం గడించిన అంతరిక్ష శాస్త్రజ్ఞులు పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకాలు 40 లక్షల రూపాయలను వెచ్చించి ఏర్పాటు చేసిన స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ ద్వారా విక్రమ్-ఎస్, విక్రమ్-1, విక్రమ్-2 లాంట్ వెహకిల్స్‌ను రూపొందించడంలో నిమగ్నం అయ్యింది. టి-హబ్‌లో ఇంక్యుబేట్ చేయబడి, టి వర్క్స మద్దతుతో స్కైరూట్ సంస్థ సబ్‌ఆర్బిటాల్ రాకెట్‌ను ప్రయోగించిన మొదటి కంపెనీగా అవతరించింది. ప్రారంభంలో అంతరిక్ష, రక్షణ కాంట్రాక్టర్ అయిన సోలార్ ఇండస్ట్రీస్ సహకారంతో 4.3 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా మారింది. 2020లో భారత ప్రభుత్వం జాతీయ స్టార్టప్ అవార్డును పొందిన తర్వాత ప్రైవేట ఉపగ్రహ తయారీ సంస్థ అయిన ధ్రువ స్పేస్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. 2021లో ఇస్రోతో గోప్యతా ఒప్పందం జరిగింది. తర్వాత పలు ప్రైవేట సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని 07 మే 2026 నాటికి 1.1 బిలియన్ డాలర్ల విలువను దాటి యూనికార్న్ కంపెనీగా ఎదిగింది.

"అందరి కోసం అంతరిక్ష తలుపులు తెరవడం" అనే లక్ష్యంతో దూసుకుపోతున్న స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ 2022లో జాతీయ పురస్కారం పొందడమే కాకుండా తెలంగాణ ప్రభుత్వంతో ? 500 కోట్ల పెట్టుబడితో ప్రైవేట్ రాకెట్ తయారీ, పరీక్షా కేంద్రాన్ని స్థాపించడానికి ఒప్పందంపై సంతకం చేసింది. 2023లో మ్యాక్స్-క్యూ అనబడే కేంద్రాన్ని హైదరాబాద్?లో స్థాపించడమే కాకుండా 2025లో ఇన్ఫినిటీ క్యాంపస్‌ను నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించి నేడు వెయ్యికి పైగా ఉద్యోగులతో ప్రగతి పథంలో పయనిస్తున్నది.స్కైరూట్ సంస్థ ద్వారా రామన్-1, కలాం-5, కలాం-100, ధావన్-1 లాంటి రాకెట్ ఇంజన్లను ఉత్పత్తి చేయడం జరుగుతున్నది. పలు విదేశీ ప్రైవేట అంతరిక్ష సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటూ అంతరిక్షం హద్దుగా అభివృద్ధిని నమోదు చేసుకుంటూ దూసుకుపోతున్న స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ మరింత అంతరిక్ష రంగంలో ముందుకు సాగాలని కోరుకుందాం, అంతరిక్షయానం చేయడానికి సిద్ధంగా ఉందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# కేడీసీసీ బ్యాంక్ వత్సవాయి బ్రాంచ్ ఆధ్వర్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఘనంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.

**ఎన్టీఆర్ మే 10** వత్సవాయి గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ వత్సవాయి బ్రాంచ్ ఆధ్వర్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఘనంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం . జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ, కేడీసీసీ సిబ్బంది మరియు సొసైటీ అధ్యక్షుల సహకారంతో ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మండుతున్న ఎండల్లో బాటసారుల దాహార్తిని తీర్చడం కన్నా గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కేడీసీసీ బ్యాంక్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన మరియు అభినందనలు లభిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం శ్రీ రఘురాం గారిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సమయంలో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ










సేవాభావంతో ముందుకు సాగుతున్న కేడీసీసీ బ్యాంక్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, వత్సవాయి మండల పరిధిలోని వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, కార్యకర్తలు, కేడీసీసీ బ్యాంక్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# కొత్త అవతారంలోకి రోహిత్ శర్మ!



ఇండియన్ క్రికెట్ దిగ్గజం, సిక్సర్ల మెషిన్ రోహిత్ శర్మ ఇప్పుడు సరికొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతున్నాడు. కేవలం క్రికెట్ పిచ్‌కే పరిమితం కాకుండా టెలివిజన్ ప్రపంచంలోకి తన అరంగేట్రం ఖరారు చేశాడు. దీనికి సంబంధించిన ఒక ఇంట్రెస్టింగ్ టీజర్‌ను సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ రిలీజ్ చేసింది. ఈ టీజర్ చూస్తుంటే రోహిత్ ఒక స్పెషల్ షోతో రాబోతున్నట్లు అర్థమవుతోంది. త్వరలోనే ఈ షో టైటిల్, కాన్సెప్ట్ గురించి మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ తన క్లాస్ చూపిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనే 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 174.01 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేస్తూ పాత రోహిత్ ను గుర్తు చేస్తున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా 7,267 పరుగులతో రికార్డుల్లో ఉన్నాడు. కెప్టెన్‌గా ముంబైకి ఐదు టైటిల్స్ అందించిన ఘనత కూడా అతనికే సొంతం. 2007లో అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన రోహిత్, మూడు ఫార్మాట్లలో తిరుగులేని ప్లేయర్ గా ఎదిగాడు. ఓవరాల్ గా 508 మ్యాచ్‌ల్లో 20,109 పరుగులు సాధించాడు. ఇందులో 50 సెంచరీలు, 111 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలను కెప్టెన్ గా, ప్లేయర్ గా గెలిచిన అరుదైన రికార్డు రోహిత్ ఖాతాలో ఉంది. టీ20 ఇంటర్నేషనల్స్ లో 4,231 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచిన రోహిత్, 2024 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఆ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం రోహిత్ ఫోకస్ అంతా 2027లో సౌత్ ఆఫ్రికా, జింబాబ్వే వేదికలుగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ మీద ఉంది. ఇందుకోసం అతను తన ఫిట్‌నెస్ ను భారీగా మెరుగుపరుచుకున్నాడు. వన్డేల్లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక ఆటగాడు రోహిత్. 264 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉంది. టెస్టుల్లో కూడా 40కి పైగా సగటుతో 4,301 పరుగులు చేసి తన సత్తా చాటుకున్నాడు. రోహిత్ కేవలం బ్యాటింగ్ తోనే కాదు, మైదానంలో తన హావభావాలు, స్టంప్ మైక్ లో రికార్డ్ అయ్యే సరదా మాటలతో ఎప్పుడూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతూ ఉంటాడు. అతని కామెడీ టైమింగ్, సెటైర్లు నెటిజన్లకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తాయి. బహుశా ఇదే క్వాలిటీ అతన్ని ఇప్పుడు టీవీ షో వైపు నడిపించి ఉండొచ్చు. క్రికెట్ పిచ్ పై ప్రత్యర్థులను వణికించే హిట్‌మ్యాన్, ఇప్పుడు బుల్లితెరపై ప్రేక్షకులను ఎలా మెప్పిస్తాడో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# క్రీడా మంత్రిగా మాజీ క్రికెటర్!

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో మాజీ టీమిండియా పేసర్ అశోక్ దిండా నూతన క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో, క్రీడా రంగంలో విశేష అనుభవమున్న దిండాకు ఈ పదవి దక్కింది.

బీజేపీ మొత్తం 294 స్థానాలకు గాను 206 సీట్లను గెలుచుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ విజయ పరంపరలో దిండా మొయినా నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2021లో తొలిసారి ఎమ్మెల్యే అయిన ఆయన, ప్రతిపక్ష హోదా నుంచి ఇప్పుడు నేరుగా కేబినెట్ మంత్రిగా పదోన్నతి పొందారు. మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే సౌరవ్ సిక్దర్, మాజీ హాకీ స్టార్ భరత్ ఛెత్రి వంటి వారి నుంచి అశోక్ దిండాకు తీవ్ర పోటీ ఎదురైంది.

క్రీడా రంగంలో ఆయనకున్న సుదీర్ఘ అనుభవం, క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహన బెంగాల్ క్రీడలకు మేలు చేస్తాయని భావించిన అధిష్టానం, దిండా వైపే మొగ్గు చూపింది.బెంగాల్ క్రీడా శాఖ బాధ్యతలు వరుసగా ఇద్దరు క్రికెటర్లకే దక్కడం విశేషం. గత తృణమూల్ ప్రభుత్వంలో మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ క్రీడా మంత్రిగా ఉండగా, ఇప్పుడు అశోక్ దిండా ఆ బాధ్యతలను స్వీకరించారు. అశోక్ దిండా క్రికెట్ కెరీర్‌కు క్రీడాభిమానుల్లో గొప్ప గౌరవం ఉంది. 2008లో ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వచ్చి, తనదైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నారు.భారత్ తరపున 13 వన్డేలు, 9 టీ20లు ఆడిన ఆయన, డొమెస్టిక్ క్రికెట్‌లో బెంగాల్ జట్టుకు వెన్నెముకగా నిలిచారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఏకంగా 420 వికెట్లు పడగొట్టి తన సత్తా చాటారు. 2021లో క్రికెట్‌కు స్వస్తి చెప్పిన దిండా, ఇప్పుడు రాజకీయ మైదానంలో క్రీడా మంత్రిగా తన రెండో ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించారు.

# సీఎస్కే నుంచి వైదొలగిన ధోనీ!


ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ అసలు కనిపించడం లేదు. అదిగో వస్తున్నాడు..ఇదిగో వస్తున్నాడని చెప్పి..ఇప్పుడు లీగ్ చివరి దశకు చేరుకుంది. అయితే ధోనీ రాకపై ఇప్పుడు అతని ఫ్యాన్స్‌కు షాకింగ్ వార్త తెలుస్తోంది. ఎంఎస్ ధోనీ ఇకపై ఆటగాడిగా కొనసాగడం కష్టంగా పరిస్థితి కనిపిస్తోంది. కానీ, ధోనీ రిటైర్మెంట్‌పై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖెల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సీఎస్కే నుండి రిటైర్ అయిన తర్వాత ధోనీకి క్రికెట్‌తో ఎలాంటి సంబంధం లేదని మైఖేల్ క్లార్క్ సంచలన ప్రకటన చేశారు. సీఎస్కే జట్టుకు ప్రతీక అయిన ధోనీ 2026 ఐపీఎల్ సిరీస్‌తో రిటైర్ అయినట్టే అని.. సీఎస్కే జట్టులో అతనికి కీలక పాత్ర ఇస్తానని చెబుతున్న తరుణంలో, రిటైర్మెంట్ తర్వాత తన ఆటతో ఎలాంటి సంబంధం ఉండదని ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అనగానే మనకు గుర్తొచ్చే ముందుగా ధోనీదే. అయితే, అతను ఈ ఏడాది ఐపీఎల్‌తో రిటైర్ అవుతాడని అంటున్నారు. ఈ సీజన్ ప్రారంభంలో ధోనీ ఆడతాడని భావించినా.. గాయం కారణంగా 2026 ఐపీఎల్ ప్రారంభం నుంచే ఆటకు దూరమయ్యాడు. ఈ విషయం అభిమానులను



తీవ్ర నిరాశకు గురిచేసింది. గత ఐపీఎల్ సీజన్‌లోనే నడుము నొప్పితో బాధపడిన అతను, ఈ సీజన్‌లో కూడా దానితో ఇబ్బంది పడుతున్నాడు. ఈ కారణంగా, అతను ఇంకా చెన్నై తుదిజట్టులో అవకాశం ఉండడం లేదు.ఎంఎస్ ధోనీ నెట్స్‌లో ప్రాక్టీస్ కొనసాగిస్తూ బ్యాటింగ్‌లో రాణిస్తున్నాడని సీఎస్‌కే జట్టు కోచ్‌లు చెబుతున్నారు. అయితే, అతను పరుగెత్తి పరుగులు చేయలేకపోతున్నాడని అంటున్నారు. ఈ కారణంగా, అతనికి ఇంకా జట్టులో చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైఖేల్ క్లార్క్ ధోనీ గురించి కొన్ని విషయాలు పంచుకున్నారు. ఇటీవలే ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న మైఖేల్ క్లార్క్ ఈ విధంగా స్పందించాడు. "ధోనీ కంటే గొప్ప వికెట్ కీపర్ మరొకరు ఉన్నారని నన్ను ఎవరూ ఒప్పించలేరు. ధోనీ నేటికీ టీ20 క్రికెట్‌లో అత్యుత్తమ వికెట్ కీపర్‌లలో ఒకడు. అతను సాధారణ ఆటగాడు కాదు, తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉన్న క్రికెట్ దిగ్గజం. కాబట్టి, అతను రిటైర్ అవ్వాలని చెప్పేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని అన్నాడు. ధోనీ రిటైర్ అయ్యాక, అతను క్రికెట్ ప్రపంచంలో కనిపించకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అదే విధంగా ధోనీ కామెంటరీ చేసే అవకాశం కూడా తక్కువగానే ఉంది. కానీ, అతను చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు రాబోయే కాలంలో మెంటార్‌గా పనిచేసినా ఆశ్చర్యం అక్కర్లేదు. అతను పూర్తిస్థాయి కోచ్‌గా వ్యవహరించడం కూడా సాధ్యం కాదు. కాబట్టి అభిమానులు ఉత్సాహం పరచడం సహా జట్టును దగ్గరుండి ప్రోత్సహించేందుకు ధోనీ అవసరం ఉండొచ్చు.

# వినేశ్ ఫొగాట్‌కు డబ్ల్యూఎఫ్ఐ షోకాజ్ నోటీసులు

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె క్రమశిక్షణారాహిత్యానికి, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఆరోపించింది. రిటైర్ అయిన అథ్లెట్లు, తిరిగి పోటీల్లో పాల్గొనాలంటే, యూడబ్ల్యూడబ్ల్యూ డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, ముందస్తుగా 6 నెలల నోటీసును తప్పనిసరిగా ఇవ్వాలి. కానీ వినేశ్ దీనిని పాటించలేదని, అందుకే ఆమెను 2026 జూన్ 26 వరకు దేశీయ ఈవెంట్లలో పోటీ చేయడానికి అనర్హురాలిగా ప్రకటిస్తున్నట్లు సమాఖ్య పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ తన 15 పేజీల నోటీసులో, వినేశ్ ప్రవర్తన దేశానికి అవమానం కలిగించిదని, భారత రెజ్లింగ్ ప్రతిష్టను దెబ్బతీసిందని పేర్కొంది. డబ్ల్యూఎఫ్ఐ రాజ్యాంగం, యూడబ్ల్యూడబ్ల్యూ అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు, డోపింగ్ నిరోధక నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించింది. వినేశ్‌పై ప్రధానంగా 4 ఆరోపణలు చేసిన భారత రెజ్లింగ్ సమాఖ్య, వాటికి ఆమె వివరణ ఇవ్వాలని కోరింది. అవి ఏమిటంటే 2024 పారిస్ ఒలింపిక్స్‌లో బరువు పెరగడం వల్ల అనర్హతకు గురవ్వడం, డోపింగ్ నిరోధక నిబంధనల ప్రకారం, అథ్లెట్ ఎక్కడ ఉన్నారో తెలపాలి (వేర్ ఎబౌట్స్). కానీ ఆమె ఆ విషయాన్ని ఎందుకు చెప్పలేదు. 2024 మార్చిలో ఐఓఏ నియమించిన అడ్-హాక్ ప్యానెల్ నిర్వహించిన సెలక్షన్ ట్రయల్స్‌లో ఆమె రెండు వేర్వేరు బరువు విభాగాల్లో పోటీ చేయడం. ఇంకా క్రమశిక్షణ రాహిత్యానికి సంబంధించిన ఆరోపణలపై వినేశ్ వివరణ ఇవ్వాలని భారత రెజ్లింగ్ సమాఖ్య తేల్చిచెప్పింది. మరోవైపు మే 10 నుంచి మే 12 వరకు గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌తో సహా ఏ



దేశీయ ఈవెంట్‌లోనూ వినేశ్ ఫొగాట్ పాల్గొనడానికి అర్హురాలు కాదని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 26 వరకు ఇది వర్తిస్తుందని పేర్కొంది. వాస్తవానికి ఈ టోర్నమెంట్‌ను తన పునరాగమనం (కమ్-బ్యాక్) ఈవెంట్‌గా వాడుకోవాలని వినేశ్ ఫొగాట్ భావించారు. కానీ తాజా నిషేధంతో ఆమె అందులో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయారు."ఇకపై ఏ రెజ్లింగ్ పోటీల్లోనైనా ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం వహించాలంటే, వినేశ్ ఫొగాట్ ఎలాంటి డోపింగ్ నిరోధక నియమాలను ఉల్లంఘించలేదని ఫెడరేషన్ సంతృప్తి చెందాలి" అని డబ్ల్యూఎఫ్ఐ తన నోటీసులో పేర్కొంది. అయితే ఈ నోటీసుపై స్పందించడానికి ఆమెకు 14 రోజుల సమయం ఇచ్చారు. పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్ మ్యాచ్‌లో అధిక బరువు కారణంగా వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. దీనితో ఆమె 2024లో రిటైర్‌మెంట్ ప్రకటించారు. అయితే తర్వాత మనస్సు మార్చుకున్న ఆమె, గోండాలో ప్రారంభమయ్యే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ ఈవెంట్‌లో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. అయితే తాను గోండా ఈవెంట్‌లో పాల్గొనకుండా డబ్ల్యూఎఫ్ఐ అడ్డుకుంటోందని వినేశ్ ఇంతకు ముందే ఆరోపించారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఫిర్యాదు చేసిన ఆరుగురిలో తాను కూడా ఉండడమే ఇందుకు కారణమని ఆమె పేర్కొన్నారు. అయితే, వాడా (డబ్ల్యూఏడీఏ) నిబంధనలు పాటించడం విషయంలో రాజీ పడలేమని, వినేశ్ తన అర్హతను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందని భారత రెజ్లింగ్ సమాఖ్య స్పష్టం చేసింది. "వాడా నిబంధనలను వినేశ్ సరిగ్గా పాటించారో, లేదో మనం చూడాలి. రిటైర్‌మెంట్ తర్వాత తిరిగి క్రీడల్లోకి రావడానికి అవసరమైన అర్హతలను ఆమె సాధించినట్లు ఇంకా రుజువు కాలేదు. మళ్లీ పోటీ చేయడానికి అర్హత సాధించాలంటే, ఆమె తప్పనిసరిగా 6 నెలల నోటీసు వ్యవధిని పూర్తి చేయాలి" అని డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్ పేర్కొన్నారు. పారిస్ ఒలింపిక్స్ నాటి సమస్యలను లేవనెత్తి, వాటి ఆధారంగా షోకాజ్ నోటీసులు ఎందుకు జారీ చేశారని విలేకరులు ప్రశ్నించగా, "ఆ సమయంలో డబ్ల్యూఎఫ్ఐ సైడ్‌లైన్స్‌లో ఉంది. తాత్కాలిక కమిటీయే వ్యవహారాన్నీ నడుపుతోంది. అంతేకాక, ఆమె పారిస్ గేమ్స్ తరువాత రిటైర్ అయ్యారు. కనుక ప్రశ్నలు అడగడానికి సమయం లేకుండా పోయింది. మళ్లీ ఇప్పుడు ఆమె తిరిగి రావాలని అనుకుంటున్నారు కాబట్టి సమాఖ్య అడిగిన వాటికి వివరణ ఇచ్చితీరాలి" అని సంజయ్ సింగ్ స్పష్టం చేశారు.

# అక్షర్ పటేల్ బ్యాటింగ్ వైఫల్యం..

ఐపీఎల్ 2026లో ఢిల్లీ క్యాపిటల్స్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముఖ్యంగా ఆ జట్టు సారథి అక్షర్ పటేల్ బ్యాటింగ్ ఫామ్ టీమ్ మేనేజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. శుక్రవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ అక్షర్ కు ఒక పీడకలలా మిగిలిపోయింది. ఈ సీజన్ లో అతను బ్యాట్ తో అస్సలు ప్రభావం చూపలేకపోతున్నాడు. తాజా మ్యాచ్ లో విఫలం అవ్వడం ద్వారా ఐపీఎల్ చరిత్రలోనే ఒక చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఒక ఐపీఎల్ సీజన్ లో కనీసం 7 ఇన్నింగ్స్ లు ఆడిన కెప్టెన్లను పరిగణనలోకి తీసుకుంటే, అక్షర్ పటేల్ యావరేజ్ (6.28) రెండో స్థానంలో ఉంది. ఈ లిస్ట్ లో అగ్రస్థానంలో రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ షేన్ వార్న్ (2.00 యావరేజ్, 2010 సీజన్) ఉన్నాడు. అక్షర్ తర్వాత ఇయాన్ మోర్గాన్ (11.08), హర్భజన్ సింగ్ (12.00), రవిచంద్రన్ అశ్విన్ (12.75) వంటి వారు ఉన్నారు. భారీ హిట్టింగ్ తో మ్యాచ్ లు గెలిపించాల్సిన కెప్టెన్ ఇలా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం అవ్వడం ఢిల్లీకి పెద్ద మైనస్ పాయింట్ అయింది. ప్రస్తుత ఐపీఎల్ లో బ్యాటర్లు 200 పైచిలుకు స్ట్రైక్ రేట్ తో విరుచుకుపడుతుంటే, అక్షర్ పటేల్ మాత్రం టెస్ట్ మ్యాచ్ ఇన్నింగ్స్ తరహాలో ఆడుతున్నాడు. ఈ సీజన్ లో కనీసం 50 బంతులు ఎదుర్కొన్న ఆటగాళ్లలో అక్షర్ స్ట్రైక్ రేట్ (74.57) అందరికంటే తక్కువ. టీ20 ఫార్మాట్ లో ఇలాంటి బ్యాటింగ్ టీమ్ విజయవకాశాలను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో పరుగులు రాబట్టడంలో అతను పూర్తిగా తడబడుతున్నాడు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో కేకేఆర్ స్పిన్నర్లు సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, వరుణ్ చక్రవర్తి ఆతిథ్య జట్టును ఊపిరి తీసుకోనివ్వలేదు. ఓపెనర్లు పాతుమ్ నిసాంక (50), కేఎల్ రాహుల్ (23) మంచి ఆరంభాన్ని ఇచ్చినా, ఆ తర్వాత వచ్చిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కేకేఆర్ స్పిన్ ఉచ్చులో చిక్కుకున్నారు. సునీల్ నరైన్ ప్రమాదకరమైన సమీర్ రిజ్వీని అవుట్ చేయగా, అనుకుల్ రాయ్ ఒకే ఓవర్లో నిశ్శంక, ట్రిస్టన్ స్టబ్స్ లను పెవిలియన్ పంపి ఢిల్లీ వెన్ను విరిచాడు.ఒకానొక దశలో ఢిల్లీ కనీసం 100 పరుగులు కూడా చేయలేని స్థితిలో ఉంది. ఆ సమయంలో యంగ్ ప్లేయర్ అశుతోష్ శర్మ 28 బంతుల్లో 39 పరుగులు చేసి స్కోరును 142కు చేర్చాడు. అతని పోరాటం లేకపోతే ఢిల్లీ పరువు దక్కేది కాదు. అక్షర్ పటేల్ ఫామ్ పై ఢిల్లీ కోచ్ హేమాంగ్ బదానీ స్పందిస్తూ.. ప్రదర్శన చేయాలి లేదా తప్పుకోవాలి' అనే స్థితిలో జట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ తన తర్వాతి మ్యాచ్ లలో పుంజుకోవాలంటే కెప్టెన్ అక్షర్ పటేల్ బ్యాట్ ఝుళిపించడం చాలా ముఖ్యం.



# యశస్వి జైస్వాల్‌పై రెండేళ్ల నిషేధం



టీమిండియా భవిష్యత్తు స్టార్లుగా వెలుగొందుతున్న యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు ఇప్పుడు అనూహ్యమైన చిక్కుల్లో పడ్డారు. జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వీరిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేయడం క్రీడా వర్గాల్లో పెను సంచలనంగా మారింది. డోపింగ్ పరీక్షల కోసం తమ ఆచూకీ (వేర్ అబౌట్స్- తెలపడంలో విఫలమవ్వడం, అలాగే అధికారులు పరీక్షల కోసం వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడంతో నాడా ఈ చర్యలు తీసుకుంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్ ఐపీఎల్‌లో బిజీగా ఉండగా.. షఫాలీ వర్మ ప్రపంచకప్ విజయానంతరం విరామంలో ఉంది. అంతర్జాతీయ క్రీడా నిబంధనల ప్రకారం.. 'రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్'లో ఉన్న ప్రతి అథ్లెట్ తమ రోజువారీ షెడ్యూల్‌ను నాడా యాప్‌లో అప్‌డేట్ చేయాలి. దీనిని 'వేర్ అబౌట్స్' అంటారు. అంటే అధికారులు నోటీసు ఇవ్వకుండా ఏ సమయంలోనైనా వచ్చి డోపింగ్ శాంపిల్స్ సేకరించే అధికారం కలిగి ఉంటారు. యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలు తాము రిజిస్టర్ చేసిన ప్రదేశాల్లో అధికారులు తనిఖీకి వెళ్లినప్పుడు అక్కడ లేకపోవడంతో దీనిని నిబంధనల ఉల్లంఘనగా నాడా పరిగణించింది. క్రీడాకారులకు ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. 'వేర్ అబౌట్స్ ఫెయిల్యూర్' చట్టం ప్రకారం.. 12 నెలల వ్యవధిలో మూడుసార్లు ఇలా పరీక్షలకు గైర్హాజరైతే.. అది డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయిన దానితో సమానంగా పరిగణించబడుతుంది. ఒకవేళ వీరు ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేకపోతే.. విచారణ అనంతరం వీరిద్దరిపై గరిష్టంగా రెండేళ్ల వరకు నిషేధం విధించే అవకాశం ఉంది. అదే జరిగితే వీరి కెరీర్ తీవ్రమైన సంక్షోభంలో పడే ప్రమాదం ఉంది.ఈ నోటీసులు కేవలం ఆ ఇద్దరు ఆటగాళ్లకే కాదు, మొత్తం భారత క్రికెట్‌కే పెద్ద ఆందోళనగా మారాయి. యశస్వి జైస్వాల్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో కీలక ఆటగాడు మాత్రమే కాదు.. టీమిండియా ఓపెనింగ్ విభాగంలో విశ్వసనీయమైన ప్లేయర్. అలాగే షఫాలీ వర్మ మహిళా క్రికెట్‌లో విధ్వంసకర బ్యాటర్. వీరిద్దరూ లేకపోవడం అంటే జట్టు బలహీనపడటమే. ముఖ్యంగా ఐపీఎల్ కీలక దశలో ఉండగా యశస్వి జైస్వాల్‌కు ఇటువంటి నోటీసులు రావడం రాజస్థాన్ యాజమాన్యానికి పెద్ద తలనొప్పిగా మారింది. ప్రస్తుతానికి నాడా వీరికి వివరణ ఇచ్చుకోవడానికి కొంత సమయం ఇచ్చింది. తమ ప్రయాణాలు లేదా అత్యవసర కారణాల వల్ల పరీక్షలకు అందుబాటులో లేమని నిరూపించుకోగలిగితే వీరు ఊపిరి పీల్చుకోవచ్చు. లేని పక్షంలో డోపింగ్ విచారణ కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంటుంది. బీసీసీఐ ఈ విషయంలో క్రీడాకారులకు ఎలా మద్దతుగా నిలుస్తుంది, ఈ యువ ఆటగాళు తమ కెరీర్‌ను ఎలా కాపాడుకుంటారు అనేది ఇప్పుడు క్రికెట్ అభిమానులందరిలో ఉత్కంఠ నెలకొంది.

ఆదివారం,
మే 10, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# 'కరుప్పు' చిత్రానికి యూకే సెన్సార్ బోర్డు గ్రీన్ సిగ్నల్

తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'కరుప్పు' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రానికి బ్రిటన్ సెన్సార్ బోర్డు ఎలాంటి కట్స్ లేకుండా 'అన్ కట్ 15' సర్టిఫికేట్ జారీ చేసింది. మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రానికి, ఇప్పటికే భారత సెన్సార్ బోర్డు 'U/A' సర్టిఫికేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. యూకే, యూరప్‌లో ఈ సినిమాను పంపిణీ చేస్తున్న అహింస ఎంటర్‌టైన్‌మెంట్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది."యూకే సెన్సార్ బోర్డు 'కరుప్పు' చిత్రాన్ని వీక్షించి, కట్స్ లేకుండా '15' రేటింగ్ ఇచ్చింది. మే 14న థియేటర్లలో భారీ పండగ వాతావరణం ఖాయం" అని నిర్మాణ సంస్థ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. దర్శకుడు ఆర్జే బాలాజీ అద్భుతంగా సినిమాను తీశారని ప్రశంసించింది. గతేడాది సూర్య పుట్టినరోజున విడుదలైన 'కరుప్పు' టీజర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

ఈ చిత్రంలో సూర్య 'శరవణన్' అనే లాయర్ పాత్రలో, అలాగే 'కరుప్పు' అనే మరో పేరుతో కనిపిస్తారని టీజర్ ద్వారా స్పష్టమైంది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, పంచ్ డైలాగులతో ఇది పూర్తిస్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, యోగి బాబు, నాటి, మలయాళ నటులు ఇంద్రాన్స్, శివాడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, 'బిగిల్', 'జవాన్' వంటి భారీ చిత్రాలకు పనిచేసిన జీకే విష్ణు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం మే 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.






# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి

## : శోభిత ధూళిపాళ

సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది.

శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

# అది వ్యక్తి విజయం కాదు.. ప్రజా విశ్వాసం

## : విజయ్‌కు మద్దతుగా మంచు మనోజ్‌పోస్ట్

తమిళనాడు రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంది. వామపక్ష పార్టీలు, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) మద్దతు ప్రకటించడంతో టీవీకే కూటమి మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంది. ఈ నేపథ్యంలో విజయ్ త్వరలోనే గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటును కోరనున్నారని తెలుస్తోంది.ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ చేశారు. విజయ్ విజయంపై తన ఆనందాన్ని, అభిప్రాయాలను పంచుకుంటూ మనోజ్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. "తమిళనాడులో ప్రజల తీర్పే అత్యున్నత శక్తి. మార్పు కోసం ప్రజలు ఏకం అయితే చరిత్ర కూడా మారిపోతుంది" అని పేర్కొన్నారు. ఎన్నో విమర్శలు, ట్రోల్స్, అడ్డంకులు ఎదురైనా తన తొలి ఎన్నికల్లోనే విజయ్ సత్తా చాటారని కొనియాడారు."దళపతి విజయ్ అనే పేరు ఇప్పుడు సామాన్య ప్రజల్లో ఆశకు ప్రతీకగా మారింది. ప్రజలను గుండెల్లో పెట్టుకునే నాయకులను తమిళనాడు ఎప్పుడూ ఆదరిస్తుంది" అని మనోజ్ పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ విజయం కాదని, మార్పు కోసం ఎదురుచూస్తున్న ప్రజల భావోద్వేగానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. డీఎంకే, ఏఐఏడీఎంకే మళ్లీ ఒక్కటవుతాయన్న ప్రచారాన్ని ఆయన పుకార్లుగా కొట్టిపారేశారు. దశాబ్దాలుగా ప్రజా తీర్పును గౌరవిస్తున్న ఆ పార్టీలకు ప్రజాస్వామ్య




# జీక్యూ కవర్‌పేజీపై కృతి స్టన్నింగ్ లుక్



వెండితెరపై తన అద్భుత నటనతో కోట్లాదిమంది అభిమానుల మనసు గెలుచుకున్న నటి కృతి సనన్ ఇప్పుడు వ్యాపార రంగంలోనూ అప్రతిహతంగా దూసుకుపోతోంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక -ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026- వేడుకలో -బ్యూటీ అంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్- పురస్కారాన్ని అందుకున్నారు. కేవలం గ్లామర్ ప్రపంచానికే పరిమితం కాకుండా.. ఒక పారిశ్రామికవేత్తగా కృతి సాధిస్తున్న విజయాలు సినిమా రంగానికి ఆవల తనకు ఉన్న బలమైన పనితనాన్ని నిరూపిస్తున్నాయి. స్కిన్ కేర్ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ కృతి ప్రారంభించిన వ్యాపార ప్రయాణం ఇప్పుడు ఒక మైలురాయిని చేరుకుంది.

కృతి సనన్ స్థాపించిన స్కిన్ కేర్ బ్రాండ్ -హైఫన్- అనతి కాలంలోనే సౌందర్య సాధనాల పరిశ్రమలో బలమైన ముద్ర వేసింది. సాధారణంగా సెలబ్రిటీలు బ్రాండ్ అంబాసిడర్లుగా మాత్రమే వ్యవహరిస్తుంటారు.. కానీ కృతి మాత్రం అందుకు భిన్నంగా ఉత్పత్తుల అభివృద్ధి.. బ్రాండ్ విజన్ .. క్వాలిటీ కంట్రోల్ వంటి విషయాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. శరీరతత్వాన్ని బట్టి హై-పెర్ఫార్మింగ్ సన్‌స్క్రీన్‌లు, బారియర్ రిపేర్ క్రీమ్‌లు - గ్లో బూస్టింగ్ సీరమ్స్ వంటి వినూత్న ఉత్పత్తులను పరిచయం చేస్తూ వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకున్నారు.




తన వ్యాపారాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో కృతి అనుసరిస్తున్న వ్యూహాలు అద్భుతమనే చెప్పాలి. ఈ రంగంలో ఇప్పటికే పోటీపడుతున్న దీపిక పదుకొనే, కత్రిన లాంటి సీనియర్లకు భిన్నంగా కృతి తన బ్రాండ్ ని సక్సెస్ చేయడంలో సఫలమైంది. సామాన్యుల చర్మ సమస్యలను అర్థం చేసుకుంటూ.. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడంలో విజయవంతమైంది. ఈ పారదర్శకతే తనను ఒక సక్సెస్ ఫుల్ అంట్రప్రెన్యూర్‌గా నిలబెట్టింది.వ్యాపారవేత్తగా బిజీగా ఉన్నా.. కృతి తన గ్లామర్ ప్రపంచాన్ని ఏమాత్రం విస్మరించడం లేదు. తాజాగా ప్రఖ్యాత -జీక్యూ- మ్యాగజైన్ కవర్ పేజీపై అదిరిపోయే డిజైనర్ లుక్ తో మెరిసిపోయింది. కృతి రెడ్ టాప్- షార్ట్స్ ధరించి ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సమ్మర్ కి అనుగుణంగా ఉండే విభిన్నమైన డిజైనర్ దుస్తులను ధరించి ఫోజులిచ్చింది. ఈ బ్యూటీ ఆకర్షణీయమైన రూపంతో పాటు .. తను షేర్ చేస్తున్న వ్యక్తిగత విషయాలు కూడా నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. తాను మనసున్న -రొమాంటిక్- వ్యక్తినని, ప్రేమ - సంబంధాల విషయంలో నమ్మకానికి, నిబద్ధతకు, నిజాయితీకి తాను అత్యంత ప్రాధాన్యతనిస్తానని ఈ సందర్భంగా కృతి వెల్లడించారు.సినిమా రంగంలో అగ్ర హీరోయిన్‌గా రాణిస్తూనే.. వ్యాపార రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్న కృతి సనన్ ప్రయాణం బహుముఖ ప్రజ్ఞకు నిదర్శనం. ఒకవైపు కళాత్మక రంగం.. మరోవైపు సాంకేతికతతో కూడిన స్కిన్ కేర్ బిజినెస్.. రెండింటినీ సమతుల్యం చేస్తూ ఈ బ్యూటీ సాగిస్తున్న ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తోంది. పట్టుదల.. స్పష్టమైన విజన్ ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని కృతి సనన్ నిరూపిస్తున్నారు. 2026లో కృతి అందుకున్న ఈ పురస్కారం కెరీర్‌లో మరొక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. కాక్ టెయిల్ 2లో కృతి సనన్ నయా గ్లామర్‌లి 2026 జూన్ 19న విడుదల కాబోతున్న -కాక్ టెయిల్ 2- చిత్రంలో కృతి సనన్ అల్లీ అనే అత్యంత స్టైలిష్- బోల్డ్ పాత్రలో కనిపిస్తోంది. ఈ సినిమా 2012 నాటి ఒరిజినల్ చిత్రానికి సీక్వెల్ కాకపోయినా అదే తరహా ఆధునిక స్నేహబంధాలు.. క్రిటికల్ ప్రేమ కథాంశంతో రూపొందుతోంది.

# ప్రేమకు లొంగిపోయిన 'రౌడీ జనార్థన'..

## విజయ్ పుట్టినరోజున ఇంట్రెస్టింగ్ పోస్టర్



విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న కొత్త చిత్రం 'రౌడీ జనార్ధన' నుంచి చిత్రబృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఈ స్టిల్ మరింత ఆసక్తిని పెంచింది.విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో విజయ్ దేవరకొండ వర్షంలో తడుస్తూ, చేతిలో రివాల్వర్ పట్టుకుని ఉన్నారు. ఓ యువతి పాదాలను ఆయన తన ఛాతీపై ఉంచుకుని, రొమాంటిక్‌గా చూస్తూ కనిపించారు. చిత్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. "ప్రపంచంతో పోరాడే మనిషి... కానీ ప్రేమకు మాత్రమే లొంగిపోతాడు. మా రౌడీ జనార్ధన విజయ్ దేవరకొండకు పుట్టినరోజు శుభాకాంక్షలు" అని క్యాప్షన్ జోడించింది.'రాజా వారు రాణి గారు' చిత్రంతో గుర్తింపు పొందిన రవికిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సరసన కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో విజయ్ దేవరకొండ సరికొత్త గెటప్, డైలాగ్ డెలివరీతో మాస్ అవతారంలో కనిపించి అంచనాలు పెంచేశారు.

1980ల కాలంలో తూర్పు గోదావరి జిల్లా నేపథ్యంలో సాగే ఈ కథను తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో డిసెంబర్ లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**